జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





# జగన్.. జారిపోతున్నారా?

- ఎన్నికల ముందు గాంభీర్యం
- పోలింగ్‌కు ముందు గాభరా
- నాడు వెంట్రుక కూడా పీకలేరన్నధీమా
- నేడు మిమ్మల్నే నమ్ముకున్నానని వేడికోలు
- నాపై కుట్రలంటూ గగ్గోలు
- జగన్ వైఖరిపై అభ్యర్థుల ఆందోళన
- ఇక డబ్బు ఖర్చు పెట్టడం దండగ అన్న నిర్ణయం
- పోలింగుకు ముందు పంపిణీ ఆపేస్తున్న అభ్యర్థులు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎంతమంది వచ్చినా నా వెంట్రుక కూడా పీకలేరు..

చంద్రబాబు ఈజ్ నథింగ్..

వైనాట్ 175?..

వైనాట్ కుప్పం?

నన్నే నమ్మండి...

ఐ హ్యావ్ నో రిగ్రెట్స్..

ఆనందంగా దిగిపోతా..

జగన్‌ను లేకుండా కుట్రలు చేస్తున్నారు..

ఎన్నికలు సజావుగా జరుగుతాయన్న ఆశలు సన్నగిల్లుతున్నాయి...

మీ చల్లని దీవెనలు నాకు అందించాలి..

అక్కా మన గుర్తు ఫ్యాను.. అన్నా మన గుర్తు ఫ్యాను.. అవ్వా మన గుర్తు ఫ్యాను..

- ఇవన్నీ నా అక్కా చెల్లెమ్మల కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి ఇచ్చానని.. 98 శాతం సంతృప్తికర విజయాలు సాధించానని.. చిక్కటి చిరునవ్వుతో అక్కాచెలెళ్లు, అవ్వాతాతలకు మేళ్లు చేశానని సగర్వంగా చెప్పుకునే, వైసీపీ అధినేత-ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యలేనంటే నమ్ముతారా? నమ్మలేరు కదా? కానీ ఆయన ఎన్నికల ప్రసంగాలు విన్న తర్వాత నమ్మి తీరాలి.

అభిమానుల దృష్టిలో జగన్ ఒక పులి. ఇంకో సింహం. మరో పులివెందుల టైగర్. మాట తప్పటం-మడమ తిప్పడం



తెలియని నేత. ఎవరికీ భయపడని మొండివాడు. ఏదైనా ధైర్యంగా ఎదుర్కొనే ధీరుడు. ఎంత కష్టమొచ్చినా చలించరు. పులికి ఆకలేస్తే గడ్డి తింటుందా? ఆకలి అయినా తట్టుకుని జంతువునే వేటాడి తింటుందన్నది ఆయన అభిమానుల వర్ణన. అది నిజమే కావచ్చు. కానీ అదంతా ఒక మూడు నెలల నాటి ముచ్చట.

ఇప్పుడు కథ మారింది. కథ వ్యధ అయింది. అది వేదన.. దానిని దాటి వేదనగా మారింది. టీడీపీ-జనసేన, అంటే చంద్రబాబు-పవన్ కల్యాణ్ తనకు వెంట్రుకతో సమానమని తల వెంట్రుకలు చూపించిన ఆ ధీశాలి, ఇప్పుడు జనం మధ్యలో నిలబడి.. 'అంతా కలసి నన్ను ఓడించే కుట్ర చేస్తున్నారని' బేలగా అరుస్తుండటం విచిత్రమే కదా? టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

మిగతా.. 2లో

## జగన్ పొత్తు... కేసుల మాఫీ కోసం

# నా పొత్తు రాష్ట్రం కోసం

- గల్లీలో గలీజు రాజకీయాలు చేస్తారు
- పోలవరం పూర్తి చేస్తా...నిర్వాసితులకు న్యాయం చేస్తా
- రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు మరో 3 రోజులే సమయం ఉంది
- మే 13న మీరు వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కావాలి
- జగన్ చేసేవన్నీ చీకటి రాజకీయాలు
- వంద రోజుల్లో గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తా
- ప్రతి పేద కుటుంబానికి పెద్దకొడుగా ఉంటా
- ఉద్యోగులందరికీ తక్కువ ధరకే ఇంటి స్థలాలు, పెండింగ్ డీఏ,టీఏ, జీపీఎఫ్ మెరుగైన పీఆర్సీ ఇస్తా
- పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు చేస్తాం
- ఏలూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

ఏలూరు:

మన రాష్ట్ర భవిష్యత్, మన బిడ్డల భవిష్యత్ మార్చుకునేందుకు మరో 3 రోజులే సమయం ఉంది. వైసీపీ అవినీతి, దోపిడి ప్రభుత్వానికి ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు నాంది పలకాలి. కూటమికి మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం వేస్తున్న ఓటు. మీరు వేసే ఓటు రైతులకు గిట్టుబాటు ధర తెస్తుంది, యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంది, మహిళలకు రక్షణ కల్పిస్తుంది. నిత్యవసర ధరలు, కరెంట్ చార్జీలు తగ్గిస్తుంది. జగన్ నాసిరకం మద్యంతో మందుబాబుల ఇళ్లు గుల్ల చేస్తున్నాడు. రూ. 60 ఉన్న క్వాటర్ రూ. 200 కి అమ్ముతూ నాసికరం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ప్రజల రక్తం తాగే జలగ జగన్. మే 13 న మీరు వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కావాలి.

జగన్ ఒక సైకో, దోపిడిదారుడు, దొంగ, అరాచకవాది. ఏ కారణం లేకుండా అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టారు. పోలవరం పూర్తయిఉంటే రాష్ట్రం సశ్యశ్యామలం అయ్యేది. అలాంటి ప్రాజెక్టు ఆపేశారు. నాపై , నాకుటుంబంపై వైసీపీ మూక చేసిన దాడి కంటే రాష్ట్రంపై కొట్టిన దెబ్బకే ఎక్కువ బాధ కలుగుతోంది. వైసీపీ పాలనలో ప్రజల జీవితాలు 30 ఏళ్లు వెనక్కి వెళ్లాయి. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ కి కేంద్రంగా మార్చారు. నేను అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తా. మీ బిడ్డల భవిష్యత్తు కాపాడుతా.

సంపద సృష్టించటం తెలిసిన పార్టీ టీడీపీ. ఆదాయం పెంచి ఆ ఆదాయం ప్రజలకు పంచుతా. మహాశక్తి పథకం కింద ప్రతి మహిళలకు నెలకు రూ.1500 అందజేస్తాం. ఐదేళ్లలో ప్రతి ఆడబిడ్డకు రూ.90 వేలు ఇవ్వబోతున్నాం. తల్లికి వందనం పథకం కింద స్కూల్కి వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15000 ఇస్తాం. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం అమలు చేస్తాం. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేను రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నెలకు రూ. 3 వేలు నిరుద్యోగభృతి ఇస్తాం. ప్రతి ఒక్కరికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా ఇస్తాం.

మిగతా.. 4లో

## ఫ్యాన్‌కి ఓటేస్తే మెడకు ఉరేసినట్లే

- జగన్ వస్తే మీ భూమి మీది కాదు
- ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 కరెంట్ ఇస్తాం
- మీ భూమి మీకు కావాలంటే కూటమి రావాలి
- జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తగులబెట్టండి
- పాసుపుస్తకంపై జగన్ బొమ్మ తీసేసి రాజముద్ర వేస్తాం
- ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలనేదే మూడు జెండాల ఎజెండా
- ఉండి ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

ఉండి:

ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు రావడం సంతోషకరం. సిద్ధాంతంగా నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రస్తుతం ఉండి ఎమ్మెల్యే రామరాజు ఒక్క మాట మాట్లాడక పోవడం నా జీవితంలో అరుదైన అనుభవం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలనేదే మూడు జండాల అజెండా.

మిగతా.. 8లో





## ఇసుక అక్రమ తవ్వకాలు తక్షణమే నిలిపివేయాలి

- జగన్ సర్కారుకు సుప్రీం షాక్


న్యూఢిల్లీ, మహానాడు

జగన్ సర్కారుకు సుప్రీంకోర్టు భారీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు తక్షణమే నిలిపివేయాలని సుప్రీం ఆదేశించింది. ఈ ప్రక్రియ వెంటనే ఆపేయడానికి అధికారుల బృందాలను క్షేత్రస్థాయికి పంపాలని సూచించింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు అక్కడికి వెళ్లి తవ్వకాలు ఆపేశారా లేదా అనేది తనిఖీ చేయాలని వెల్లడించింది.

## జాతిపిత ముఖానికి జగన్ మాస్క్

- వైసీపీ శ్రేణుల వికృత చేష్టలు

మంగళగిరి, మహానాడు:



మంగళగిరిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభ సందర్భంగా వైసీపీ శ్రేణుల వికృత చేష్టలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

ఏకంగా జాతిపిత గాంధీ విగ్రహం తలకు జగన్ మాస్క్ పెట్టి అవమానించారు. మంగళగిరి పాత బస్టాండ్ చేనేత భవన్ ప్రాంగణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడ ఇటీవల ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం ముఖానికి జగన్ మాస్క్‌ను తొడిగారు. శుక్రవారం సీఎం జగన్ పాత బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ బహిరంగ సభ నేపథ్యంలో వైసీపీ శ్రేణులు వికృత చేష్టలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చేనేత భవన్‌లో పోలీసులు ఉన్నా ఈ ఘటన జరగడం చర్చనీయాంశమైంది.



## మోదీకి పాలమూరు పౌరుషాన్ని రుచిచూపండి

- పెంచి పోషించిన కాంగ్రెస్‌పైనే అరుణమ్మ పగబట్టింది
- ఆమెను గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే ఇసుక దోపిడీ ఖాయం
- కేసీఆర్ ధన దాహానికి నిదర్శనం పాలమూరు ఎత్తిపోతల
- మక్తల్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మక్తల్, మహానాడు:

తెలంగాణ పౌరుషాన్ని, పాలమూరు పౌరుషాన్ని మోదీకి రుచి చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మక్తల్ జన జాతర సభలో ఆయన ప్రసంగించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తోంది. మతాల మధ్య, మనుషుల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తోంది. యూపీలో ఎంతో మంది రాజకీయ ఉద్దండులు ఉన్నా అక్కడకు పెట్టుబడులు ఎందుకు రావడంలేదు? ఇందుకు మత కలహాలు కారణం కాదా? బీజేపీకి ఓటు వేస్తే రాష్ట్రం వందేళ్లు వెనక్కు వెళుతుందన్నారు. తెలంగాణలో 68 శాతం కృష్ణా నదీ జలాలు ఉంటే అందులో 52 శాతం ఈ ప్రాంతం నుంచే వస్తాయి. కళ్ల ముందు కృష్ణమ్మ బిరాబిరా తరలిపోతున్నా కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఇక్కడి ప్రజలది.

మిగతా.. 2లో

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే..

# ఉగ్రవాదులకు చోటిచ్చినట్లే


- దోపిడీ, ఉగ్రవాదుల భద్రతే..కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్
- ముస్లింలకే మొత్తం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కుట్రలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల తొలగింపునకు యత్నిస్తున్నారు
- ఇద్దరు ఆర్ఆర్‌లు తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారు
- మరో ఆర్ రజాకార్ ట్యాక్స్ వసూలు చేస్తున్నాడు
- మీ ఆస్తిపై కాంగ్రెస్ కన్నేసింది.. వారసులకు కాకుండా కుట్ర
- ఓట్ జిహాద్‌లకు ఓటమి తప్పదు..
- తెలంగాణ ప్రజల మూడ్ కనిపిస్తోంది
- మూడు పార్టీలను వద్దనుకుంటున్నారు
- హైదరాబాద్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ పర్యటనలో ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉగ్రవాదులకు అవకాశం ఇచ్చినట్లేనని వ్యాఖ్యానించారు. దోపిడీ, ఉగ్రవాదుల భద్రతే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్ అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల తొలగించి మొత్తం రిజర్వేషన్లను ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆస్తిపై వారసులకు కాకుండా కుట్ర చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని కోరా రు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్ గిరి, చేవెళ్ల, భువనగిరి పార్లమెంట్‌కు సంబంధించిన బీజేపీ ఎన్నికల బహిరంగ

మిగతా.. 2లో

## వైసీపీ ప్రలోభాలకు లొంగిపోవద్దు



4 లో

## జగన్‌కు ఓటర్ల బాండ్

- సోషల్‌మీడియాలో హల్‌చల్





4 లో

## ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం



5 లో

## కుప్పం, మంగళగిరికి జగన్ 300 కోట్ల చొప్పున పంపారు!



5 లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 11, మే 2024

# జగన్.. జారిపోతున్నారా?

(మొదటిపేజీ తరువాయి..)

దశాబ్దాల నుంచి గెలుస్తూ వస్తున్న కుప్పం సెంటర్‌లో నిలబడి, వైనాట్ కుప్పం? వైనాట్175? అని తొడగొట్టి సవాల్ చేసిన పులివెందుల పులి.. ఇంకొన్నిరోజుల్లో పోలింగ్ ఉందనగా, "జగన్‌ను లేకుండా కుట్రలు చేస్తున్నారు. మీరే నన్ను కాపాడాల"ంటూ, ఆర్తిగా అర్థిస్తారని ఎవరైనా ఊహించారా? లేదు.

కానీ వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు జనాలను దాదాపు బ్రతిమిలాడుతున్నారు. మీకోసం అన్నిసార్లు బటన్లు నొక్కా కాబట్టి, నాకోసం మీరు రెండు బటన్లు నొక్కమని దీనంగా ప్రార్థిస్తున్నారు. అసలు తనకు టీడీపీ–జనసేన వెంట్రుకతో సమానమని ధీమాతోచెప్పిన ఆ ధీరుడు, ఇప్పుడు తనను గెలిపించే బాధ్యత మీదేనని చెప్పడమే వింత!

'ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదు. ఇక మీరే దిక్కని' బొంగురు స్వరంతో, వణుకుతున్న గొంతుతో వేదనాభరిత ప్రసంగం చేస్తున్న ఈ జగనేనా.. వైనాట్ కుప్పం? వైనాట్ 175? నా వెంట్రుకలు కూడా పీకలేరని చెప్పిందని, ఆశ్చర్యపడక తప్పదు. ఆ మధ్యలో ఒక జాతీయ చానెల్‌తో మాట్లాడుతూ, 'నాకేమీ రిగ్రెట్స్ లేవు. ఆనందంగా దిగిపోతా"నని కాడికిందపడేసిన ఆ జగనే.. అంతకుముందు 'నన్ను మాత్రమే నమ్మండ'ని చెప్పారంటే ఆశ్చర్యపోక తప్పదు మరి.

కొద్దినెలల వ్యవధిలోనే ఇన్ని రసాలు పోసిన పోషించిన వైసీపీ అధినేత జగన్, ఇప్పుడు ఎన్నికలు సక్రమంగా జరగవంటూ పూర్తిగా కాడి కిందపడేయం చూస్తే.. జగన్ జారిపోతున్నారా? జనసేనాధిపతి పవన్ కల్యాణ్ చెప్పినట్లు 'జగన్‌కు తన ఓటమి ఖాయమని తెలిసిపోయింది' అన్న అనుమానం రావడం సహజం.

ఫలితాలపై తమ పార్టీ అధినేత జగన్‌లో రోజురోజుకూ మార ుతున్న వైఖరి, ఆందోళనతో చేస్తున్న వ్యాఖ్యలు వైసీపీ అభ్యర్థులపై పెను ప్రభావం చూపిస్తున్నాయి. స్వయంగా తమ అధినేతనే పార్టీ ఓడిపోతుందేమోనన్న సంకేతాలివ్వడమే దానికి కారణం. దానితో కీలకమైన ఈ మూడు రోజుల్లో, ఇక డబ్బు ఖర్చు పెట్టడకూడదన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎలాగూ పార్టీ అధికారంలోకి రాదని స్వయంగా అధినేతనే ఆందోళన పడుతున్నప్పుడు, ఇక చేతి చమురు వదిలించుకోవడం ఎందుకన్న భావన వైసీపీ అభ్యర్థుల్లో స్థిరపడింది.

అంటే ఓట్లకు డబ్బు పంచడం మాని, పోలింగురోజు వరకూ ఖర్చులు చూసుకుంటే సరిపోతుందన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పోలింగ్‌బూత్ ఏజెంట్ల ఖర్చులు, ఆరోజు భోజనాల ఖర్చులు, ఓటర్లను తీసుకువచ్చేందుకు ఆటో, రిక్షా ఖర్చులు మాత్రమే పెడితే సరిపోతుందన్న భావన వైసీపీ అభ్యర్థుల్లో వ్యక్తమవుతోంది.

దానితో పార్టీ అభ్యర్థులు డబ్బులు ఖర్చు పెట్టడం లేదంటూ.. గుంటూరు–కృష్ణా–ప్రకాశం–నెల్లూరు జిల్లాల నియోజకవర్గనేతలు పార్టీ నాయక త్వానికి, పార్టీ ఇన్చార్జిలకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎంపీ అభ్యర్థులు ఇచ్చిన డబ్బులు మాత్రమే ఖర్చు పెడుతున్నారన్నది వారి ఫిర్యాదు. అయితే రాయలసీమలో మాత్రం వైసీపీ అభ్యర్థులు గెలుపు ధీమాతోనే ఖర్చు పెడుతున్నారట.

విజయనగరం జిల్లా మినహా..ఉభయ గోదావరి, ఉత్త రాంధ్రలోని విశాఖ, శ్రీకాకుళం జిల్లా అభ్యర్థులు కూడా పార్టీ ఇచ్చిన డబ్బు ఖర్చు పెట్టడం లేదన్న ఫిర్యాదులొస్తున్నట్లు సమా చారం. ఉత్తరాంధ్రలో ఉన్నత హెూదాలో పనిచేస్తున్న ఒక అభ్యర్థి సతీమణి అయితే.. ఓడిపోయే దానికి డబ్బులు ఖర్చు పెట్టడం ఎందుకని, ఖర్చు పెట్టడం మానేశారన్న ఫిర్యాదులొస్తున్నాయట.

ఎన్నికల్లో ఎవరికైనా, ఏ పార్టీకయినా చివరి మూడురోజులే కీలకం. పంపిణీలో సింహభాగం జరిగేది కూడా ఆ మూడురోజులే. సహజంగా కీలక నేతల కొనుగోళ్లు, ఓటర్ల కొనుగోళ్లు, తాయిలాలు వంటివన్నీ ఈ మూడురోజుల్లోనే జరుగుతుంటాయి. అలాంటిది ఈ కీలకమైన సమయంలో అభ్యర్థులు చేతులెత్తేస్తే తమ పార్టీ విజయం సంగతి ఏమిటని, అభ్యర్థులపై ఆధారపడే నియోజకవర్గ నేతలు ఆందోళన చెందుతున్నారు.

# మోదీకి పాలమూరు పౌరుషాన్ని రుచిచూపండి

**(మొదటిపేజీ తరువాయి..)**

పదేళ్ల కేసీఆర్ పాలనలో పాలమూరు ఎత్తిపోతల పూర్తి కాలేదు. జూరాల సామర్థ్యం పెంచలేదు. మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కాలేదు. పాలమూరు ఎత్తిపో తలను కేసీఆర్ తన ధన దాహానికి ఉపయోగించుకున్నారు తప్ప ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

అరుణమ్మ ఓడితే నష్టమేం లేదు...

ఢిల్లీ నుంచి మోదీ మనపై దండయాత్రకు బయలుదేరారు. మన ఇంటి దొంగలు ఆయనకు మద్దతుగా ఇక్కడ కత్తి పట్టుకుని తిరుగుతున్నారు. కాంగ్రెస్‌ను ఓడిరచాలని కుట్రలు చేస్తున్నా రు. అరుణమ్మ ఒక్కసారి ఎంపీ కాకుంటే తెలంగాణకు వచ్చే నష్టం లేదు.. పాలమూరుకు వచ్చే కష్టం లేదు..కానీ, ఇక్కడ కాంగ్రెస్‌ను గెలిపించకపోతే పాలమూరు భవిష్యత్తు గందరగోళంలో పడుతుంది.. అరుణమ్మ గెలిస్తే మీ మాజీ ఎమ్మెల్యే మళ్లీ ఊర్ల మీద పడతాడు. ఇసుక దోపిడీకి పాల్పడుతాడు. మంత్రిని చేసిన కాంగ్రెస్‌ను అరుణమ్మ ఓడిరచాలని పగపట్టింది. మీరు పెం చిన ఈ చెట్టును నరకాలని ఢిల్లీ నుంచి గొడ్డలి పట్టుకుని బయలుదేరారు. బంగ్లా రాజకీయాల ను తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో మన పాలమూరు ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం. నా చివరి రక్తపు బొట్టు వరకు పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటా. వంశీచంద్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ అంటే గూండాల పార్టీ



**కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కొత్త వెలుగులు చిందిస్తుంది**

**జనసేన పోరాటమే ప్రజల్లో ధైర్యం నింపింది**

**కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**జాతీయ స్థాయిలో పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం**

**పిఠాపురం బహిరంగ సభలో జనసేన పార్టీ అభ్యర్థులు పవన్ కళ్యాణ్**

పిఠాపురం: 'వైసీపీ అంటే గూండాల పార్టీ. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కరిని కూడా ప్రశాంతంగా బతకనివ్వలేదు. వాళ్ల అరాచకాలు, దాష్టీకాలు చూసి ఎవరికైనా వీధుల్లోకి రావాలంటే భయం.. రోడ్ల మీద తిరగాలంటే భయం. హక్కులు హరించారు అని చెప్పడానికి భయం. ఇంతలా ప్రజలను భయపెట్టిన ప్రభుత్వాలు గతంలో ఎప్పుడు లేవ'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ పుట్టించిన ఆ భయాన్ని పోగొట్టింది జనసేన పార్టీ, జన సైనికులు, వీర మహిళల పోరాటమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేకంగా నామినేషన్లు వేసి జగన్ అహాన్ని అణిచి వేశారని చెప్పారు. ఈ రోజు జగన్ భయపడు తున్నాడంటే ఒక్క జనసేన పార్టీకేనని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పిఠాపురంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "రాహువు పట్టిన పట్టు ఒక సెకండు అఖండమైన లోక బాంధవుడు అసలే లేకుండా పోతాడా? మూరు?డు గడియారంలో ముళ్ళు కదలనీయకుంటే ధరాగమనమంతటితో తలక్రిందులైపోతుందా..? అన్న చందంగా 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను చేతిలో పెట్టుకొని వైసీపీ ప్రజలను భయపెట్టింది. కడుపు మండిన భవన నిర్మాణ కార్మికులు, ఉద్యోగులు, అఘాయిత్యానికి గురైన సుగాలి ప్రీతి తల్లి బయటకు వస్తే ప్రాణాలను పణంగా పెట్టి బయటకు వచ్చాను. జనసేన పార్టీని ఒక్క ఎన్నికల కోసం స్థాపించలేదు. మన బిడ్డల భవిష్యత్తు కోసం స్థాపించాను. ఒక తరం కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను.

# రూ.9 లక్షల కోట్లు ఇస్తే... గాడిద గుడ్డు అంటారా?

- **బీజేపీని ఎదుర్కోలేక పిరికిపందల్లా తప్పుడు ప్రచారం**
- **భాగ్యనగర జన సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, మహానాడు: భాగ్యనగరంలో శుక్రవారం జరిగిన జన సభలో ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 17కు 17 ఎంపీ సీట్లలో బీజేపీ పోటీ చేస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు పిరికిపందల్లా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏం అమలు చేశారో, ఎలా చేయబోతున్నారో చెప్పకుండా బీజేపీపై తప్పుడు ప్రచారంతో బురదజల్లుతున్నారు. వారిని చూసి ప్రజలు నవ్వు కుంటున్నారు. వారిని ప్రజలు నమ్మడం లేదు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని ప్రజలు చెబుతున్నారు. మోదీ లేని దేశాన్ని ప్రజలు ఊహించలేదు. తెలంగాణ ప్రజలందరూ బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోదీ నాయక త్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తాం. మాకు కావాల్సింది తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ మాత్రమే. రేవంత్ ఏ సభకు వెళ్లినా తలపై గాడిదగుడ్డు పెట్టుకుని వెళు తున్నారు...సిగ్గుండాలి. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.9 లక్షల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తే దాన్ని గాడిద గుడ్డుతో పోలుస్తున్నాడు. మోదీ ప్రభుత్వం రైతులను ఆదుకునేలా మూడు విడతల్లో రైతుల అకౌంట్లలో జమ చేస్తోంది. అనేక రకాలుగా తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే మిడి మిడి జ్ఞానంతో బీజేపీని విమర్శిస్తున్నారు. మే 13న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. ఉగ్రవాదులకు చోటిచ్చినట్లే

**(మొదటిపేజీ తరువాయి..)**

సభలో ప్రధాని నరేంద్రమోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ మాట్లాడుతూ భారత ఉజ్వల భవిష్యత్ కోసం మీ కమిట్‌మెంట్ ఎంతో స్పెషల్. హైదరాబాద్ ఇంకా మరెంతో ప్రత్యేకం.. మరీ ప్రత్యేకంగా ఈ వేదిక ఇంకా ప్రత్యేకం. పదేళ్ల క్రితం ఇక్కడే ఒక సభ పెట్టాను.. ఆ సభకు టికెట్ పెట్టాం. ఈ సభ ఒక టర్నింగ్ పాయింట్ అయింది. దేశంలోని నిరాశకు కూడా ఆశ చిగురించింది. తెలంగాణ ప్రజల మూడ్ ఏంటనేది ఇప్పుడు తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలను వద్దనుకుంటున్నారు. 4 జూన్ తర్వాత ఏం జరుగుతుందనేది నాకు స్పష్టంగా కనిపిస్తోంది. 4 జూన్ తర్వాత 140 కోట్ల ప్రజలు విజయాన్ని సాధిస్తా రు.. భారతదేశ విరోధులు మాత్రం ఓడిపోతారు. సీఏఏ, యూనిఫాం సివిల్ కోడ్, ట్రిపు ల్ తలాక్‌ను వ్యతిరేకించే వారు, అవినీతిపరులు, ఓట్ జిహాద్ అనేవారు ఓడిపోతారు. హైదరాబాద్ సొల్యూషన్ సిటీ. ఇక్కడ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

**దోపిడీ, ఉగ్రవాదులను కాపాడుకోవడమే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్**

కానీ దేశం అవినీతి లాంటి సమస్యను అధిగమిస్తుందా? లక్షల కోట్ల స్కామ్ చేసిన పార్టీలను దాటుకుని ముందుకువెళతామా? యువతను పట్టించుకోని పార్టీలు దేశ భవిష్యత్‌ను మారుస్తాయా? ప్రతి ప్రాజెక్టులో కరెప్షన్ చేసే పార్టీలు.. మోడల్ ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్‌ను డెవలప్ చేస్తాయా? ఇవన్నీ మోదీ చేయలేడు.. కానీ ఒక్క మీ ఓటు చేయగలదు. దేశం ఈ రోజు ఒక డిజిటల్ పవర్, స్టార్టప్ పవర్, స్పేస్ పవర్..ఇవి మోదీ ట్రాక్ రికార్డ్. కానీ, కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్ ఏంటి? దోచుకోవడమే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. ఉగ్రవాదులను కాపాడుకోవడమే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్.

**బాంబు బ్లాస్ట్‌లను ఆపింది మీ ఓటు...**

మొదటిసారి ఓట్లు వేసే వారు ఒక్కసారి పదేళ్లలో మేమేం చేశామో తెలుసుకోవాలి. ఎందుకంటే కొత్త ఓటర్లు పదేళ్ల క్రితం 10 ఏళ్ల వయసులో ఉండి ఉంటారు. వారికి ఏం జరిగిందో కూడా తెలియదు. గతంలో దిల్‌షుక్‌నగర్‌లో బాంబ్ బ్లాస్ట్ జరిగిందనే విష యం తెలుసుకోవాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎల్లప్పుడూ ఇలాంటి న్యూస్ వినిపించేది. ఒక ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లి తిందామంటే బ్లాస్ట్ జరుగుతుంది. మూవీకి వెళ్లినా..బస్సులో ప్రయాణిం చినా బ్లాస్ట్ జరుగుతుంది. కానీ, ఇప్పుడు ఇలాంటి న్యూస్ ఏమైనా బయటకు వచ్చిందా? మరి ఈ బాంబు బ్లాస్టులను మీ ఒక్క ఓటు ఆపింది.

**ఉగ్రవాదులను ఎంటర్ కానివ్వొద్దు...**


మోదీ సేవ దేశానికి అవసరమని కేంద్రంలో బీజేపీకి అవకాశం ఇచ్చారు. ఇది కాంగ్రెస్ కూటమికి నచ్చడం లేదు. అందుకే మోదీని రాకుండా చేయాలని కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే.. మళ్లీ పాత రోజులు వచ్చినట్లే..అందుకే దేశంలో ఉగ్రవాదులను ఎంటర్ కానివ్వొద్దు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మిడిల్ క్లాస్ ప్రజలను అవమానించేలా మాట్లాడేవారు. ఈసారి మేని ఫెస్టోలో మిడిల్ క్లాస్ ప్రజలకు కావాల్సిన ఎలాంటి అంశం లేదు. కానీ మిడిల్ క్లాస్ ప్రజల ఓటు బ్యాంకు కోసం ఇప్పు డు ప్రయత్నాలు చేస్తోంది. మీ ఆస్తిపై వారసులకు అధికారం లేకుండా చేయాలని కాం గ్రెస్ చూస్తోంది. మీ ఆస్తిని కూడా వారసులకు కాకుండా చేసే కాంగ్రెస్ అవసరమా?

**దేశాన్ని విదేశీ కళ్లద్దాల్లో చూసే కాంగ్రెస్...**

కాంగ్రెస్ నరనరాల్లో రేసిజం అనే విషం నిండి ఉంది. అందుకే కాంగ్రెస్, ఇండియా కూటమితో చాలా జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్ యువరాజుకు ఒక ఫిలాసఫర్ ట్యూషన్ చెప్పి కొన్ని ఐడియాలు ఇస్తున్నాడు. అయోధ్య రామమందిరం నిర్మాణం జరగొద్దని చెప్పాడు.. పూజలు కూడా నిర్వహిం చొద్దని యువరాజుకు చెప్పాడు. దేశాన్ని విదేశీ కళ్లద్దాల్లో చూసే కాంగ్రెస్‌కు ఐడియా ఆఫ్ ఇండియా అనే దానిపై కనీసం అంచనా కూడా వేయలేదు. వెయ్యేళ్ల సంస్కృతి, సత్యమేవ జయతే, అహింస పరమోధర్మః, బుద్ధం శరణం గచ్ఛామి, గాడ్ ఈజ్ గ్రేట్.. ఇవన్నీ.. ఐడియా ఆఫ్ ఇండియా నాకు జన్మనిచ్చిన భూమి స్వర్గం కంటే ఎక్కువ ఇది. ఐడియా ఆఫ్ ఇండియా అధికారం కోసం కాంగ్రెస్, ఆ పార్టీ ఆలోచన విధానమున్న ఏ పార్టీ అయినా ఏమైనా చేస్తాయి.

**ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను... ముస్లింలకు ఇవ్వాలని చూస్తున్నారు...**

హైదరాబాద్‌లో ఎంఐఎం గెలుపు కోసం బలమైన అభ్యర్థులను కూడా నిలబెట్టలేదు. కేవలం ఓటు బ్యాంకు ఎక్కడ కోల్పోతామోననే భయంతో ఇతర పార్టీలు అలా చేస్తున్నా యి. కాంగ్రెస్..తన ఓటు బ్యాంకు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను ముస్లింలకు ఇస్తోంది. కాంగ్రెస్ నేతలు ముస్లింలకు మొత్తం రిజర్వేషన్లు ఇవ్వాలని చూస్తున్నారు.




**ఇద్దరు ఆర్ఆర్‌లు తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారు**

ఒక ఆర్.. తెలంగాణలో... మరొక ఆర్ ఢిల్లీలో ఉన్నారు.. ఇద్దరు కలిసి హైదరాబాద్‌ను, తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారు. ఇక్కడ మరొక ఆర్ కూడా ఉంది.. అదే రజాకార్ ట్యాక్స్.. వీరు ఎలా వసూలు చేస్తారనేది పాతబస్తీలో తెలుస్తుంది. పాత బస్తీలో కనీస సౌకర్యాలు కూడా లేవు. గతంలో చిన్న వర్షానికే నీట మునుగుతోంది. వీటిని పరిష్కరించమంటే మాత్రం పరిష్కరించడం లేదు. పవర్ కట్ కారణంగా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బీఆర్ఎస్‌కు మీరు ఓటేస్తే అది కాంగ్రెస్‌కు వేసినట్లే. కాంగ్రెస్‌కు వేసే ఓటుతో ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాదు. అందుకే కమలం పువ్వు గర్తుకు ఓటేయండి. హైదరాబాద్‌తో పాటు ఇతర లోక్‌సభ స్థానాల్లో పాత రికార్డులను బద్దలు చేస్తారా? లేదా? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి లోక్‌సభ సీట్ గెలుస్తుంది. దాదాపు అన్ని పోలింగ్ బూత్‌లలో గెలిపించాలని పిలుపునిచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 11, మే 2024



## హిందువులంతా ధర్మరక్షకులకే ఓటెయ్యాలి

- సాధుసంతుల పిలుపు
- ధర్మ విరోధులను ఓటుతోనే సమాధి చేయాకంటే ధర్మరక్షకులకే ఓటేయాలి
- విశ్వహిందూ పరిషత్ పిలుపు

హైదరాబాద్, మహానాడు

ప్రస్తుతం జరుగుతున్న సాధారణ పార్లమెంట్ ఎన్నికలలో హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉండే నాయకులకి ఓటు వేయాలనీ సాధుసంతులు అన్నారు. సనాతన హైందవ ధర్మ సంరక్షకులు, సాధుసంతులకు, మఠాధిపతులు, పీఠాధిపతులకు అండదండగా నిలబడే వారిని ఎన్నికలలో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్‌భాగ్ ప్రెస్ క్లబ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాధుసంతులు మాట్లాడారు. హిందువులంతా సమైక్యంగా ధర్మపరీక్షకులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను సమష్టిగా తిప్పి కొట్టాలంటే.. ధర్మానికి అండగా నిలబడే సమర్ధవంతమైన నాయకులనే ఆదరించాలనీ హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. మతమార్పిడిని ప్రోత్సహిస్తూ.. లవ్ జిహాద్ ను ఎంకరేజ్ చేస్తూ... హిందూ ధర్మాన్ని అవహేళన చేసే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. దేవాలయాల భూములు కబ్జాలు చేస్తూ... దేవుడి సొమ్మును మింగుతున్న నేతలు నేడు సమాజంలో దర్జాగా తిరుగుతున్నారని, వారిని ఓటుతోనే సమాధి చేయాలన్నారు.

దేశం కోసం.. ధర్మం కోసం.. హైందవ సమాజం కోసం పరితపిస్తున్న నేతలను ఆదరిస్తేనే హిందువుల మనుగడ అని.. లేదంటే హిందువులు కనుమరుగవడం ఖాయమని స్వామీజీలు పేర్కొన్నారు. నేడు దేశంలో బలమైన సుస్థిరమైన నాయకులు ఉన్నారని, వారిని మరోసారి ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నేడు హిందూ సమాజంపై దాడి చేసేందుకు విధర్మీయులంతా ఐక్యమత్యంగా ముందుకు వస్తున్నారని.. వారంతా ఓటుతోనే మనపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అయితే ఎలక్షన్ రోజు అంటే హాలిడే కాదని.. (పోలింగ్ తేదీ సెలవు దినం కాదని) ప్రతి ఒక్కరూ శ్రమకోర్చి క్యూలో నిలబడి హిందూ ధర్మ పరిరక్షకులకు ఓటు వేయాలనీ వారు సూచించారు.

ఈరోజు దేశవ్యాప్తంగా ఓటు నమోదు వివరాలను పరిశీలిస్తే భయంకరమైన నిజాలు బయటపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింల ఓటింగ్ శాతం దాదాపు 11 శాతం పెరిగిందని.. అదే సందర్భంలో హిందువుల ఓటు ఆరు శాతం తగ్గిందనే వివరాలు మన దృష్టికి వస్తున్నాయన్నారు. ఇది భయంకరమైన పెను ప్రమాదానికి సవాలు లాంటిదని చెప్పారు. ఇప్పటికే హిందువుల జనాభా తగ్గుముఖం పట్టిందని, పెళ్లీడుకు వచ్చిన అమ్మాయిలను మతం మార్చి లవ్ జిహాద్ పేరా ఎరవేసుకుపోవడం.. దానికి తోడు సామాజిక అసమానతలు.. ఆర్థిక అసమాన తల కారణంగా రకరకాల ప్రలోభాలకు గురిచేసి మతమార్పిడి చేయడం వంటి అనేక సమస్యలతో హిందుత్వం సతమతమవుతుందన్నారు.

మన అనైక్యత వల్లనే 15 నిమిషాలలో హిందువులను అంతం చేస్తామని బహిరంగంగా హెచ్చరిస్తున్నా.. ఏ రాజకీయ నాయకుడు కూడా వారిని తప్పు పట్టడం లేదన్నారు. అంటే ఓటు ఎంత ప్రాధాన్యం సంతరించుకుందో మనం గమనించాలన్నారు. అయోధ్య శ్రీరాముడి అక్షంతలపై అనేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నటువంటి విషయం మనం గమనిస్తున్నామన్నారు. హిందువులంతా సంఘటితమై హిందూ ధర్మ పరిరక్షిణకు కట్టుబడి ఉండే నాయకులను ఎన్నుకోవాలన్నారు.

విలేకరుల సమావేశంలో సుదర్శన స్వామీజీ, (దండి ఆశ్రమం, కామారెడ్డి) బెనారస్ గురూజీ (శ్రీ జగదాంబ శక్తి పీఠం, బాచుపల్లి) మాత పద్మజానంద (పరాశక్తి పీఠం, ఆనంద్ బాగ్, మల్కాజ్గిరి) విజయ ప్రతాప్ మహారాజ్ (యోగా గురుజి) గురూజీ జగన్నాథశాస్త్రి (శ్రీ పీఠం ,అల్వాల్) వెంకటేశ్వర ఆచార్య (ధర్మసంవర్ధన పీఠం, ఉప్పల్) కాంతేంద్ర స్వామీజీ (దత్తపీఠం అబ్దుల్లాపూర్ మెట్) విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భోజనపల్లి నరసింహామూర్తి, శాలివాహన పండరినాథ్, రామరాజు, పగుడాకుల బాలస్వామి, జగదీశ్వర్, సుభాష్ చందర్, శివరాములు, పుప్పాల వెంకటేశ్వరరావు, మల్లికార్జున్, రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సుజనాను గెలిపించుకుంటాం..

- నగరాల నేతలు రాంపిళ్ళ, పిల్లా

విజయవాడ,మహానాడు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరిని అత్యధిక మెజారిటీ గెలిపించుకుంటామని నగరాల సామాజిక వర్గ నేతలు తెలిపారు. బీజేపీ ఎన్నికల కార్యాలయంలో నగరాల సంఘ నేతలు రాంపిల్ల శ్రీనివాసరావు, పిల్లా శ్రీను, బాయన శేఖర్ బాబు, బాయన అచ్యుత రావు, గుజ్జారీ అమర్ తదితరులు మీడియాతో మాట్లాడారు. పశ్చిమానికి సరైన అభ్యర్థిగా సుజనాను భగవంతుడే పంపించారని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన కంకణ బద్ధులయి ఉన్నారని రాంపిల్ల శ్రీను అన్నారు.

మౌలిక వసతులకల్పనకు సుజనా తన ప్రణాళికను వివరించాక వెస్ట్‌కు ఆయనే సరైన నాయకుడిగా తాము గుర్తించామని తెలిపారు. సుజనాను భారీ మెజారిటీ గెలిపించుకునేందుకు నగరాల సామాజిక వర్గం తీర్మానించుకుందని తెలిపారు. సైకో జగన్ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.



పిల్లా శ్రీను మాట్లాడుతూ నగరాలకు కళ్యాణ మండపానికి వేయి గజాల స్థలం కోరితే సుజనా అంగీకరించారని, తమ దేవస్థానం అభివృద్ధికి కూడా ఆయన కృషి చేస్తానని చెప్పారనీ ఈ కారణంగా సుజనాని గెలిపించేందుకు తాము అందరం నిర్ణయించుకున్నామని శ్రీను తెలిపారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతా

- విజయవాడ పశ్చిమను ఆదర్శంగా నిలుపుతా
- ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని ఏపీలోనే ఆదర్శంగా మారుస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి మరోసారి స్పష్టం చేశారు. ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. శుక్రవారం



ఉదయం బుద్దా వెంకన్న, నాగుల్ మీరాతో కలిసి కాళేశ్వరరావు మార్కెట్, హోల్ సేల్ పూల మార్కెట్ వాణిజ్య సముదాయాలలో పర్యటించారు. స్థానిక వ్యాపారస్తులు, ముఠా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తాను గెలిచిన తరువాత పూల మార్కెట్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారస్తుల అభివృద్ధిని ముఠాకూలీల సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోక పోగా అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని సుజనా విమర్శించారు. కూటమితోనే ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన తనకు సొంత జిల్లాపై అవగాహన ఉందని ప్రచారంలో అనేక సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని వాటన్నింటినీ పరిష్కరించి విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇప్పటికే నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం



చేశామని చెప్పారు. సంపద సృష్టించే విధంగా కూరగాయలు, పూల మార్కెట్లను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యానికి ఈ నియోజకవర్గంలో ఉన్న అనేక సమస్యలే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా సుజనా పర్యటించారు. కొండలు, గట్లు ఎక్కి ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలిశారు. మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల దుస్థితిని సుజనాకు ప్రజలు వివరించారు. 22 డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని సుజనా చెప్పారు.

అలాగే వ్యాపారులు, ముఠా కార్మికుల ఇబ్బందులను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రచార ఆర్భాటమే తప్ప...పని చేయాలనే తపన వైసీపీ నేతలకు లేదని దుయ్యబట్టారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హోల్ సేల్ పూల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు అశోక్, ఉపాధ్యక్షుడు సయ్యద్ రఫీ, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ పల్లంటి గంగ, రౌతు తారక శ్రీనివాస్, మాత శివ, పైడి రాము, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజ రయ్యారు.

ఆ తర్వాత తుమ్మలపల్లి వారి కళాక్షేత్రం వద్దనున్న వీరబాబు స్వామివారి ఆలయాన్ని సుజనా చౌదరి సందర్శించారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సుజనాకు ఆలయ అధ్యక్షుడు కె.జనార్దన్ రావు, కోశాధికారి బసవరాజు స్వాగతం పలికారు

## తెరుచుకున్న కేదార్‌నాథ్ దేవాలయం

- యమునోత్రి ఆలయం ఉదయం 7 గంటలకే
- ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ తొలి పూజ
- కేదారేశ్వరుడికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు
- పువ్వులతో సర్వాంగ సుందరం

ఉత్తరాఖండ్,మహానాడు:

ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయం శుక్రవారం ఉదయం తెరుచుకుంది.వేద పండితుల



మంత్రోచ్ఛ రణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులను అధికారులు తెరిచారు. అనంతరం ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కేదారేశ్వరు డికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతి ర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. ప్రతి యేటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పరమేశ్వరుడి దర్శనం కోసం కేదార్‌నాథ్‌కు వస్తుం టారు. శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు.

దాదాపు ఆరు నెలల పాటు ఇలాగే ఆలయం మూసి ఉంచడం జరుగుతుంది. నేడు ఆరు నెలల తర్వాత తిరిగి తెరిచిన సందర్భంగా అధికారులు ఆలయాన్ని, పువ్వులతో సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తా బు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టారు. యమునోత్రి ఆలయం ఉదయం 7 గంటలకే తెరుచుకుంది.







## వడ్డేశ్వరం రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్

## రచ్చబండతో జనాలకు చేరువయ్యా

మంగళగిరి

దాదాపు రెండునెలలకు పైగా రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యాను, క్షేత్రస్థాయిలో వారి సమస్యలన్నీ తెలుసుకోగలిగాను, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం వడ్డేశ్వరం రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... వడ్డేశ్వరంలో నిర్వహించిన కార్యక్రమంతో ఇప్పటివరకు నియోజకవర్గంలో 67రచ్చబండ సభలు నిర్వహించాను. ఎన్నికలప్పుడు చేతులూపడం, రోడ్ షోలు చేయడం కాదు. అనునిత్యం ప్రజల్లో ఉండేవాడే నిజమైన నాయకుడు. రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో ఘనవిజయం సాధించాక ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటానని లోకేష్ చెప్పారు.

మైనార్టీ రిజర్వేషన్లపై జగన్ కి చిత్తశుద్ధి లేదు. మన ప్రభుత్వం రాగానే న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి 4శాతం రిజర్వేషన్ అమలుకు కృషిచేస్తాం. జగన్ కి తెలిసింది ప్రజలను కుల,మతాల వారీగా విడగొట్టడమే.

సీఏఏకు అనుకూలంగా ఓటేసింది, మాట్లాడింది వైకాపా ఎంపీలే. మైనారిటీలను మా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. జగన్ రెడ్డి పాలనలో మైనార్టీలు, దళితులపై దాడులు పెరిగాయి. ఎన్నాళ్లు భయంతో బతుకుతారు?

కూటమి ప్రభుత్వం రాగానే మైనార్టీలు, దళితులకు జగన్ నిలిపివేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునరుద్ధరిస్తాం. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెన్నంటే ఉన్నా. అధికారంలోకి రాగానే దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలు అందజేస్తాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. రౌడీ బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లపై ఉక్కుపాదం మోపుతామని లోకేష్ చెప్పారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024

# జగన్‌కు ఓటర్ల బాండ్

## - సోషల్‌మీడియాలో హల్‌చల్


ఏపీలో సంచలనం సృష్టిస్తున్న ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ బాండ్ అంశం.. ఇప్పుడు ఏకంగా జగన్ గెలిస్తే తమ భూములు ఆయనకు, ముందస్తుగా బాండు రాసిచ్చే నిస్సహాయ పరిస్థితి కనిపిస్తోంది. ఆ మేరకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్‌కు మా భూములు మీకు అప్పగిస్తున్నాం. ఇకపై వాటిపై మాకు ఎలాంటి అధికారం లేదంటూ రాసిచ్చిన బాండ్ ఒకటి పోలింగ్‌కు రెండురోజుల ముందు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అంటే జగన్ పార్టీకి ఓటు వేస్తే ఎవరికీ తమ భూములపై హక్కులుండవని, అవన్నీ జగన్ సర్కారు హక్కుభక్తుమవుతాయన్న



సందేశం ఇస్తూ రాసిచ్చిన 100 రూపాయల నాన్ జ్యుడియిషల్ బాండ్ ఒకటి సోషల్‌మీడియా వేదికగా గ్రామాల రచ్చబండలో రచ్చగా మారింది.

"ది 13-5-2024 సోమవారం జగనార్పణం
రాసిచ్చేవారు: ఆంధ్రరాష్ట్ర ప్రజలు
వ్రాయించుకున్నవారు: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి
ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఫ్యాను గుర్తుమీద నొక్కడం ద్వారా నాపేరు మీదున్న యావదాస్థిని జగన్‌కు ధారాదత్తం ఇస్తున్నామని, ఇక మీదట మాకు మా కుటుంబసభ్యులకు ఈ ఆస్థితో ఎటువంటి సంబంధం లేదు.
ఇది నా మూర?త్వంతో, అవివేకంతో తీసుకున్న నిర్ణయం.
నా భూమి-మీ హక్కు
ఫ్యానుకు ఓటేసినందుకు నా ఖర్మ"

అంటూ జగన్‌కు రాష్ట్ర ప్రజల పేరిట రాసిచ్చిన బాండ్.. సోషల్‌మీడియా ద్వారా గ్రామ స్థాయికి చేరిపోయి, అది రచ్చబండల దగ్గర హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఈ చట్టంపై పీకల్లోతు కోపంలో ఉన్న రైతులు, సాధారణ ప్రజలకు...




సర్వశ్వం కోల్పోయే దస్తావేజు

ది. 13-05-2024 సోమవారం జగనార్పణం

వ్రాసి ఇచ్చేవారు : ఆంధ్రరాష్ట్ర ప్రజలు

వ్రాయించుకున్నవారు : వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ఉదయం 7 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరుకు ఫ్యాన్ గుర్తు మీద నొక్కడం ద్వారా నా పేరు మీద ఉన్న యావదాస్థిని జగన్‌కి దారాదత్తం ఇస్తున్నామని, ఇక ఇకమీదట మాకు మా కుటుంబ సభ్యులకు ఈ ఆస్థితో ఎటువంటి సంబంధములేదు.

ఇది నా మూర్ఖత్వంతో, అవివేకంతో తీసుకున్న నిర్ణయం

నా భూమి - మీ హక్కు

ప్యానుకు ఓటు వేసినందుకు నా ఖర్మ

సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్న వ్యంగ్య దస్తావేజు

జగన్ పార్టీపై అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. మా భూములపై జగన్ పెత్తనమేంటి? మా పాసుపుస్తకాలపై జగన్ ఫొటో ఏమిటి అంటూ ఆంధ్రాజనం ఆత్మాభిమానంతో రగలిపోతోంది. దానికి ఈ బాండ్ పేపర్ తోడయింది. దీని ప్రభావం జగన్ పార్టీకి ఏ స్థాయిలో ఝలక్ ఇస్తుందో చూడాలి మరి!

# సుజనావైపే ముస్లింలు

## మైనారిటీ నాయకురాలు మొబినా

**విజయవాడ,మహానాడు:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి నియోజకవర్గ ముస్లింలు అండగా ఉన్నారని మైనారిటీ నాయకురాలు షేక్ మొబినా అన్నారు. బీజేపీ ఎన్నికల కార్యాలయంలో మీడియాతో శుక్రవారం మాట్లాడారు. కొండ ప్రాంతాల ప్రజలకు సుజనా చౌదరి ఇళ్ల పట్టాలు మంజూరుపై సానుకూలంగా స్పందించారన్నారు. ప్రజల సమస్యలపై ఆయన అధ్యయనం చేయడం గమనిస్తే ప్రజలపై సుజనా నిబద్ధత అర్థం అవుతోందని అన్నారు. పంజా సెంటర్లో పవన్ కళ్యాణ్ ముస్లిం సామాజిక వర్గం పట్ల ప్రేమ కురిపించారని అన్నారు. టీడీపీ



హయాంలో ముస్లింలకు రంజాన్ తోఫా వంటి సౌకర్యాలు కల్పించారని, అయితే వైసీపీ హయాంలో రద్దు చేశారని, వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో సుజనాను ముస్లింలు గెలిపించుకుంటారని మొబినా ధీమా వ్యక్తం చేశారు.




## జగన్ పొత్తు... కేసుల మాఫీ కోసం

# నా పొత్తు రాష్ట్రం కోసం

(మొదటిపేజీ తరువాయి..)

చందన్న భీమా 5 లక్షలిస్తాం.

పింఛన్లు ప్రవేశపెట్టిన నాయకుడు నందమూరి తారకరామారావు. 1985లో పింఛన్ ప్రవేశపెట్టాడు. టీడీపీ హయాంలో రూ.200 నుంచి పదిరెట్లు పెంచి రూ.2 వేలు పెంచిన ఘనత టీడీపీది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.4 వేలకు పెంచి మీ ఇంటిదగ్గరకే ఇస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు రూ.వెయ్యి అదనంగా కలిపి జూలై?లో రూ.7 వేలు పింఛన్ ఇంటివద్దకే అందజేస్తాం. జగన్ మాత్రం 2029కి రూ. 500 పెంచుతాడంట. ఎవరు పేదల మనిషో ఆలోచించండి. ప్రతి పేద కుటుంబానికి పెద్దకొడుగా ఉంటా.

జగన్ ....నాఎస్సీలు,ఎస్టీలు,బీసీలు,మైనార్టీలు అంటాడు, ఆయన వాళ్లకు చేసిందేంటి? దళితుల్ని చంపి డోర్ డెలివరి చేసినా చర్యలు లేవు. ముస్లింలకు రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య రద్దు చేశాడు. 4 శాతం రిజర్వేషన్లపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రిజర్వేషన్లపై న్యాయస్థానాల్లో పోరాటం చేసి రిజర్వేషన్లు కాపాడుతా. షాధీఖానాలు కట్టిన పార్టీ టీడీపీ. ఉర్దూను రెండో భాషగా చేశాం. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. మక్కా యాత్రకు వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం. రూ. 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలిస్తాం. ఎన్.ఆర్సీ, సీఏఏ అంశాల్లో కేంద్రానికి వైసీపీ మద్దతు తెలపింది. జగన్ డిల్లీలో మద్దతు తెలిపి గల్లీలో గలీజు రాజకీయాలు చేస్తారు. నేను ఏదైనా చెప్పే చేస్తా.. బహిరంగంగా చేస్తా. జగన్ చేసేవన్నీ చీకటి రాజకీయాలు. జగన్ పొత్తు కేసుల మాఫీ కోసం నా పొత్తు రాష్ట్రం కోసం. ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావటం కోసం.

### ప్రజల పట్టాదారు పాసుపుస్తకాలపై సైకో జగన్ ఫోటో ఏంటి?

మీ తాతలు, తల్లితండ్రులు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలపై సైకో జగన్ బొమ్మ ఏంటి? నేను రాగానే ఇవన్నీ చింపి చెత్తబుట్టలో వేసి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలిస్తా. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చారు. మీ భూములు మీ పేరు మీద ఉండవు, పట్టణాల్లో ఉండేవాళ్లు ఈ చట్టంతో మాకేం పని అనుకోవద్దు. మీ ఇంటి పట్టాలు కూడా వేరే వారి పేర్లపై రాసి మీకు తెలియకుండా మీ ఆస్తిని సైకో అమ్ముకుంటాడు. నేను రాగానే ఈ చట్టం రద్దు చేస్తా.

### ఉద్యోగుల సంక్షేమం భాద్యత నాది

వైసీపీ దబ్బులిస్తున్నా..తీసుకోకుండా ఉద్యోగులంతా ఎన్డీయేకు ఏకపక్షంగా ఓట్లేశారు. వాడలు, ఊర్లు అన్నీ ఏకమై వైసీపీకి డిపాజిట్లు రాకుండా చిత్తు చిత్తుగా ఓడించాలి. నేను రాగానే ఉద్యోగులకు ప్రతి నెలా 1 వతేదీనే జీతాలిస్తా. పెండింగ్ డీఏ,టీఏ, జీపీఎఫ్ సాధ్యమైనంత త్వరలో ఇస్తా. ఐఆర్ ఇస్తాం, మెరుగైన పీ ఆర్సీ ఇస్తాం. హెల్త్ స్కీం తెస్తాం, 6 నెలల్లో సమస్య పరిష్కరిస్తా. ఉద్యోగులందరికీ తక్కువ ధరకే ఇంటి స్థలాలిస్తా. పోలీసులకు పెండింగ్ లో ఉన్న సరెండర్



లీవ్ ని సొమ్ము చేసుకునే అవకాశమిస్తా. రద్దైన అలవెన్సులు ఇస్తా, వీక్లీ ఆఫ్ అమలు చేస్తాం.

హెూంగార్డుల రూ. 9 వేలు ఉన్న జీతం రూ. 18 వేలు నేనే చేశా. దాన్ని రూ. 25 వేలకు పెంచుతా. పోలీసులు రిక్రూట్ మెంట్ లో హెూంగార్డులకు రిజర్వేషన్లు ఇస్తాం. అంగన్వాడీ, ఆశావర్కర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ న్యాయం చేస్తాం. పొదుపు సంఘాల యానిమేటర్లుకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం. గోపాల మిత్ర, ఆరోగ్య మిత్ర, భీమా మిత్రలకు న్యాయం చేస్తాం. జూనియర్ డాక్టర్ల సమస్య పరిస్కరిస్తాం.

### పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తా

ఏలూరులో ప్లాప్ సంస్థ నిర్మించిన శ్మశాన వాటికను కూల్చేశాడు దుర్మార్గుడు. చంటి నాయకత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. జిల్లాల వారీగా ఏబీ.సీడీ వర్గీకరణ చేస్తానని ఎమ్మార్పీఎస్ నాయకులకు హామీ ఇస్తున్నా. జగన్ పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు, పోలవరం నిర్వాసితులందరికీ ఆర్ .అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తా. వారికి అన్ని విధాల న్యాయం చేస్తాం. నేను రాగానే అన్న క్యాంటీన్ తో పేదలకు అన్నం పెడతా, చంద్రన్న భీమా, విదేశీ విద్య వంటి సంక్షేమ పథకాలు పునరుద్ధిస్తాం. మీరంతా ఎన్డీయే కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# వైసీపీ ప్రలోభాలకు లొంగిపోవద్దు

## వైసీపీ అవినీతి సొమ్ముతో ప్రజల ఓట్లు కొనాలని చూస్తోంది

## గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి

## నేను జగన్‌లా మాటలు చెప్పను.. పిఠాపురం ప్రజలకు అండగా ఉంటా

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం... రూ. 20 వేల వేట విరామ భృతి

## పిఠాపురం నియోజకవర్గం ఎన్నికల ప్రచార ర్యాలీలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**పిఠాపురం:** 'వైసీపీ అవినీతి సొమ్ముతో పిఠాపురం ప్రజల ఓట్లు కొనాలని చూస్తోంది. ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో డబ్బు, మద్యం వెదజల్లి గెలవాలని చూస్తోంది. అది ప్రజల ఆరోగ్యాలు నాశనం చేసిన కల్తీ మద్యం తాలూకు డబ్బు. వైసీపీ ప్రలోభాలకు తలొగ్గవద్దు. గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి కూటమికి మద్దతు తెలపండి. పిఠాపురం అభివృద్ధికి కట్టుబడి ఉంటామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. పిఠాపురం ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి మద్దతు తెలపగా, జన ప్రభంజనం మధ్య పవన్ కళ్యాణ్ రోడ్ షో సాగింది. రోడ్ షోలో భాగంగా చిత్రాడ, జగ్గయ్యచెరువు, పాదగయ క్షేత్రం సర్కిల్, గొల్లప్రోలు, మల్లవరం, కోనపాపపేట, మూలపేట, ఉప్పాడ తదితర గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామగ్రామాన గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి తనతో పాటు కాకినాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చాలా గ్రామాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు ఉన్నాయి. డ్రెయిన్లలో పూడికలు తీసే దిక్కు లేక మురుగునీటి పారుదల ఇబ్బందికరంగా తయారయ్యింది. చెత్త పన్ను వసూలు చేస్తున్న ఈ చెత్త ప్రభుత్వం రోడ్ల వెంట ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటోంది. ఎస్ఈజెడ్ పరిధిలో ఉపాధి అవకాశాలు లేవు. మత్స్యకారులకు భరోసా లేదు.

కెమికల్ ఫ్యాక్టరీలు వదిలే రసాయన వ్యర్థాలు మూలంగా మత్స్య సంపదను దెబ్బ తింటోంది. రిలయన్స్, ఒ.ఎన్.జి.సిల డ్రిల్లింగ్ కి మత్స్య సంపద చెదిరిపోతోంది. ఆయా కంపెనీల





నుంచి న్యాయంగా మత్స్యకారులకు అందాల్సిన పరిహారం అందడం లేదు. తీర ప్రాంతం కోతకు గురై గ్రామాలు కోతకు గురవుతుంటే పట్టించుకునే నాథుడు లేడు. గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి నన్ను గెలిపించండి. కూటమి నాయకత్వంతో కలసి మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం.

మత్స్యకారులకు అండగా ఉంటాం. సబ్సిడీ డీజిల్ తీర ప్రాంతాలకు అందుబాటులో ఉంచుతాం. వేట విరామ భృతి రూ. 20 వేలు అందచేస్తాం. సబ్సిడీపై వేట సామాగ్రి అందచేస్తాం. తీర ప్రాంతం కోతకు గురి కాకుండా జీయో ట్యూబ్ వ్యవస్థను తీసుకువస్తాం. కెమికల్ ఫ్యాక్టరీలు సముద్ర జలాలను విషతుల్యం చేయకుండా కాలుష్యకారకాలను శుద్ధి చేసిన తర్వాత సముద్రంలోకి వదిలేలా చర్యలు తీసుకుంటాం. ఇంటింటికీ ఉద్యోగాలు ఇస్తామని ఎస్ఈజెడ్కి భూములు తీసుకుని మాట తప్పారు. అక్కడ ఉపాధి అవకాశాలు సృష్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. సెజ్ బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము.

రోడ్ షో లో పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ వర్మ , బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు , జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్లు సాగర్, జానీ మాస్టర్, పెద్ద సంఖ్యలో మూడు పార్టీల శ్రేణులు పాల్గొన్నాయి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024

## హామీలన్నీ నెరవేరుస్తాం : బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీకి చోటు లేదని బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 35వ డివిజన్లోని పూర్ణానందం పేట పెజ్జోని పేట బాప్టిస్ట్ పాలెం తదితర ఏరియాలలో పర్యటించారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల అనంతరం వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తారని స్పష్టం చేశారు. నియోజవర్గ అభివృద్ధిని విస్మరించిన వైసీపీ నేతలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి అన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే కూటమిగా జతకట్టామని ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ బుద్దా వెంకన్న టిడిపి అధికార ప్రతినిధి నాగుల మీరా టిడిపి మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ 35వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు బూదాల నందకుమారి జనసేన డివిజన్ ప్రెసిడెంట్ నారాయణస్వామి ప్రదీప్ రాజ్ బిజెపి డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ హనుమంతరావు మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం

- మీ భూమి పత్రాలపై గుమస్తా పెత్తనం ఏంటి?
- గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు
- కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది
- గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు
- పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు.
- గన్నవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**గన్నవరం:**

గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు

చివరి గడియకు వచ్చాం. మూడు రోజుల్లో ఎన్నికలు ముగియనున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ లో ఒక పెద్ద సైకో ఉన్నాడు. గన్నవరంలో ఒక పిల్లసైకో ఉన్నాడు. ఈ పిల్ల సైకో తిన్నింటి వాసాలు లెక్క పెట్టేవాడు. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తాం. యార్లగడ్డ వెంకట్రావు చదువుకున్న వ్యక్తి. రాజకీయాలను ఆసరా చేసుకోలేదు. తెలివితేటలతో అమెరికా వెళ్లి సంపద సృష్టించిన వ్యక్తి. ఇక్కడ పిల్లసైకో రౌడీయిజం, భూకబ్జాలతో డబ్బులు సంపాదించాడు

చరిత్రలో మీరు చూడని విధంగా పిల్ల సైకో ఓడిపోబోతున్నాడు. ఎగిరెగిరిపడ్డావ్...నా దగ్గర తోక జాడిస్తే..తోక కత్తిరిస్తాం..కానీ ఎవరిని వదిలిపెట్టం. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ 9 సార్లకు గాను 8 సార్లు గెలిచింది తెలుగుదేశమే. యార్లగడ్డ గెలుపు రాసుకోండి. దోపిడీ రాజ్యం నడుస్తోంది. మద్యం, ఇసుకలో దోచేశారు. పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు. కొండల్ని తవ్వేసిన అనకొండలు వారు. భూ కబ్జాలు పెరిగాయి.



మీ తాతలు, తండ్రులు ఇచ్చిన భూమి పత్రాలపై జగన్ రెడ్డి బొమ్మలున్న ఈ పాస్ పుస్తకాలను ఏం చేయాలి. చించి చెత్తబుట్టలో వేయాలా వద్దా? జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోతుంది. ఒరినల్ పత్రాలు జగన్ రెడ్డి వద్ద పెట్టుకుని మీకు జెరాక్సు కాపీలు ఇస్తానంటున్నాడు. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు. సాక్షికి గుమస్తా..రాష్ట్రానికి సలహాదారుడైన సజ్జల ఏదైనా చేస్తానంటున్నాడు. మీ భూమి పత్రాలపై ఒక గుమస్తా పెత్తనం ఏంటి?. ఆ గుమస్తా మీ పత్రాలకు భద్రత కల్పిస్తాడంట. గుమస్తాలు సలహాదారులైతే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారు. మన ఆస్తిపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటి?

ఆస్తులు కొట్టేయడానికి ఇదో కొత్తమార్గం. ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ను జగన్ రెడ్డే నామినేట్ చేస్తాడు. ఆయన చెప్పిందే ఫైనల్. మీ భూములపై న్యాయం చెప్పేందుకు కోర్టులకు కూడా హక్కు లేదంట. దీనిపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు. నేడు మీ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు, 10/1 అండంగల్, ఈసీలు ఉన్న జగన్ రెడ్డి సైకోలు భూములను కొట్టేస్తున్నారు. ఇవన్నీ లేకపోతే రేపు మీరేమవుతారు.

ఆడబిడ్డలు గుర్తుపెట్టుకోండి. ఎన్నికల్లో ప్యాన్ తిరిగితే మీ మెడకు ఉరే. మీరు ప్యాన్ కు ఉరి వేస్తేనే మీ ఆస్తులకు రక్షణ. అందుకే, నేను వస్తానే..లాండ్ టెటిలింగ్ యాక్టును రద్దు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్రవేసి మరలా మీకు పాస్ పుస్తకాలు ఇస్తా. రేపు మధ్యాహ్నం ప్రజలందరూ అన్ని బూతులకు వచ్చి జగన్ రెడ్డి ఇచ్చిన జెరాక్స్ కాపీని చింపి చెత్తబుట్టలో వేయండి. మీ ఆస్తులకు భద్రత కావాలంటే ఉదయం 7 గంటలకే మీరు పోలింగ్ బూతులకు వెళ్లాలి. మీరు ఓటు వేయకపోతే..మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. మీకు గొడ్డలి కావాలా?



### జగన్ రెడ్డి అవినీతి సొమ్మును తిరస్కరించిన ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం

జగన్ రెడ్డి టీచర్లను వేధించారు. మద్యం షాపుల వద్ద డ్యూటీకి పెట్టారు, టాయ్‌లెట్ల పోటోలు తీయించారు. అందుకే నిన్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగుల్లో టీచర్లందరూ జగన్ రెడ్డిని వ్యతిరేకించారు. పోలీసులు బ్రహ్మాండంగా ఓటువేశారు. ఉద్యోగస్తుల్లో నూటికి తొంభై శాతం మంది మనకే ఓటేశారు. ఇది రాష్ట్రంలోని ట్రెండ్ కు నిదర్శనం. రేపు జరగబోయే ఎన్నికల్లో ఊర్లకు ఊర్లు ఒకటి అవుతాయి. జగన్ రెడ్డి వద్ద డబ్బులుంటే మా దగ్గర నీతి ఉందని ఉద్యోగస్తులు నిరూపించారు. జగన్ రెడ్డి డబ్బులను తిరస్కరించారు. నువ్విచ్చే అవినీతి డబ్బులు మాకొద్దంటూ..మన దగ్గరకు వచ్చి రూ.5, రూ.10 వేలు ఇచ్చి ఎన్నికల ఖర్చులకు ఉంచమని చెప్పారు. ఉద్యోగులలో ఉన్న చైతన్యం బ్రహ్మాండం. వారిని అభినందిస్తున్నా. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం.

బాలశౌరి ఒక మంచి నాయకుడు. జగన్ రెడ్డి నన్ను, పవన్ కళ్యాణ్ లను తిట్టమంటే...తిట్టే సంస్కృతి తనది కాదని అభివృద్ధి చేయడమే తెలుసని బయటకొచ్చిన నాయకుడు బాలశౌరి. జగన్ రెడ్డి ఎంపీ ఇస్తానంటే వద్దని జనసేనలో చేరారు.




### కేంద్రంలో వచ్చేది
# కాంగ్రెస్ సర్కారే

- దామోదర్ రెడ్డి హయాంలోనే సూర్యాపేట అభివృద్ధి
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్
- అర్హులైన వారందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు
- రుణమాఫీ చేస్తాం
- - రోడ్ షోలో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి
- జానారెడ్డి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది
- - దామోదర్ రెడ్డి

**సూర్యాపేట,మహానాడు:** సూర్యాపేట అభివృద్ధి దామోదర్ రెడ్డి హయాంలోనే జరిగింది. పాలేరు రిజర్వాయర్ నుంచి సూర్యాపేటకు నీళ్లు అందించిందే జానారెడ్డి. సూర్యాపేటకు జగదీశ్ రెడ్డి ఏం చేశారో సమాధానం చెప్పాలి? బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీమ్..ఇరుపార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి.

సూర్యాపేటకు ఇప్పటి వరకు బీజేపీ చేసిందేమీ లేదు..ఇక చేయబోయేది కూడా ఏమీలేదు. బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి పోయింది. అయినా..రేవంత్ సారథ్యంలోని మన ప్రజా ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకటో తారీఖునే ప్రభుత్వోద్యోగులకు వేతనాలు అందు తున్నాయి. అర్హులైన వారందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం.. రుణమాఫీ చేస్తాం.

కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుంది పెద్దలు దామోదర్ రెడ్డితో కలిసి సూర్యాపేట అభివృద్ధికి కృషి చేస్తా. బీజేపీ, బీఆర్ఎస్ లకు ఒక్క ఓటు పడకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే. ఈ రెండ్రోజులు మీరు కష్టపడండి.. వచ్చే ఐదేళ్లు మిమల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. సూర్యాపేట నుంచి భారీ మెజార్టీ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపైనే ఉంది.

### వార్ వన్ సైడే: దామోదర్ రెడ్డి

నల్గొండ పార్లమెంట్‌లో వార్ వన్ సైడే. రఘువీర్ రెడ్డి గెలుపు పక్కా.. భారీ మెజార్టీయే మనందరి లక్ష్యం. సూర్యాపేట నుంచి 50 వేల మెజార్టీ ఇవ్వాలి. కాంగ్రెస్ ర్యాలీతో బీఆర్ఎస్ గుండెలో దడపుట్టింది. సూర్యాపేటకు పదేళ్లలో అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ చేసింది శూన్యం. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దేశంలోనే అత్యధిక శాఖలు, అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన ఘనత జానారెడ్డిది. సూర్యాపేటలోని రహదారులన్నీ జానారెడ్డి పుణ్యమే. జానారెడ్డి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. ప్రతీ ఒక్క కార్యకర్త ఈ రెండ్రోజులు కష్టపడి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నా. ఎల్లవేళలా నా ఇంటి తలుపులు మీ కోసమే తెరిచి ఉంటాయి. ఇవాళ ఆయా పార్టీల నుంచి వెయ్యి మంది పార్టీలో చేరడం సంతోషం.

# కుప్పం, మంగళగిరికి జగన్ 300 కోట్ల చొప్పున పంపారు!

- పాపపు సొమ్ము ఓటుకు రూ.10వేలు ఇస్తారట.. తీసుకోండి
- మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభలో యువనేత లోకేష్

**మంగళగిరి,**

ఇసుక, మద్యం, గంజాయి ద్వారా అడ్డగోలుగా దోచుకున్న జగన్... కుప్పం, మంగళగిరి నియోజకవర్గాలకు 300 కోట్ల చొప్పున దోపిడీ సొమ్ము పంపించారని యువనేత నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరులో జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటుకు 10వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారని సమాచారం ఉంది.









గత అయిదేళ్లుగా ఒక్కో ఓటరు వద్దనుంచి జగన్ లక్ష రూపాయలు దోచుకున్న జగన్... ఇప్పుడు ఖర్చుచేస్తున్నది పదోవంతే, ఆ డబ్బు మీదే... తీసుకొని ఓటు మాత్రం నిరం తరం ప్రజలకోసం శ్రమిస్తున్న తమకు వేయాలని కోరారు. మంగళగిరికి కంపెనీలే వచ్చే అవకాశం లేదని ఎమ్మెల్యే ఆర్కే చెబుతున్నారు,

నేను మంత్రిగా ఉండగా మంగళగిరి ఆటోనగర్ లో తెచ్చిన పైకేర్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఈరోజు 580మంది పనిచేస్తున్నారు.

అధికారంతో పాటు అభివృద్ధి చేయాలనే సంకల్పం కూడా ఉంటేనే ఇది సాధ్యం. ప్రజాప్రభుత్వం వచ్చిన వెనువెంటనే రాజధాని పనులు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తా. ప్రతిఏటా సింగిల్ జాబ్ నోటిఫికేషన్ తో ప్యూన్ నుంచి గ్రూప్-1 వరకు ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేస్తామని లోకేష్ చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024


# హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా?

- కేసీఆర్ లాంటి గలీజు లీడర్ ఇంకొకరు లేరు
- వినోద్ ఓడిపోతే బీఆర్ఎస్‌ను మూసేసి రాజకీయ సన్యాసం చేస్తావా?
- ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతిపరుడు కేసీఆరే
- నా వెనుక 80 శాతం హిందువులున్నారు...
- కేసీఆర్‌ను ఓడిరచేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలంటావా?
- బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఫైర్



**కరీంనగర్, మహానాడు:**
20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను కించ పరుస్తావా? హిందువులారా మీ సత్తా ఏందో కేసీఆర్‌కు మళ్లీ రుచి చూపించాలని బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బీజేపీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్‌లపై ఆయన నిప్పులు చెరిగారు. ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా... వినోద్ ఓడిపోతే బీఆర్ఎస్‌ను మూసేసి రాజకీయ సన్యాసం చేస్తావా? అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు.

### మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ కుట్ర

కేటీఆర్ నోటి నుంచి జై శ్రీరామ్ మాటే రాదా..కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ చేస్తున్న కుట్ర అని మండిపడ్డారు. ఓట్ల కోసం సర్జికల్ స్ట్రైక్స్ చేసిన సైనికులనే అవమానిస్తా వా? కేసీఆర్ లాంటి గలీజు లీడర్ ఇంకొకరు లేరు. కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే లేరు. ఎమోషనల్ బ్లాక్ మెయిల్‌తో 1400 మంది ప్రాణాలను బలిగొన్న రాక్షసుడివి నువ్వే..ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి పరుడివి నువ్వే.. అంటూ ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్ల అవినీతి బయటపడుతుందనే భయంతో కాళేశ్వరంపై డీపీఆర్ ఇవ్వ కుండా జాతీయ హోదా పేరుతో కేంద్రాన్ని బదనాం చేయాల నుకున్న మోసగాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకూ పనికిరాకుండా పోయిన కాళేశ్వరం ప్రాజెక్టును చిన్న సమస్యగా చిత్రీకరిస్తున్న దగుల్బాజీ కేసీఆర్ అన్నారు. తెలంగాణకు కేంద్రం రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులిచ్చింది. ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? చర్చకు సిద్ధమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఆధారాలు నిరూపిస్తామని సవాల్ విసిరారు.

### నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు

కేసీఆర్‌తో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ ప్రశ్నిస్తుంటే నన్ను ఓడిరచడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వందల కోట్లు ఖర్చు పెడుతున్నాయన్నారు. ఓటుకు రూ.5 వేలు ఒకరు, రూ.2 వేల చొప్పున మరొకరు పంచు తున్నారని వ్యాఖ్యానించారు. అయినా కరీంనగర్ ప్రజలంతా నావైపే ఉన్నారు. సిరిసిల్ల నేతన్నల చావులకు కారణం మీరే కదా? బతుకమ్మ బకాయిలివ్వకుండా అరిగోస పెడుతున్నది మీరే కదా? విద్యుత్ బిల్లులు, యార్న్‌పై సబ్సిడీ ఇవ్వకుండా సాంచాలు మూతపడేలా చేసింది మీరే కదా? రైతులు పంట నష్టపోతే పరిహారం కూడా ఇవ్వలేని మీరా మాట్లాడేది? తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మాది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. కేటీఆర్ సభలో ప్రశ్నించిన హిందుత్వవాదుల అరెస్టును ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు నగదు జమ
# ఎందుకు చేయలేకపోయారు?

- పోలింగ్ తేదీకి ముందే ఎందుకు చేస్తున్నారు?
- బటన్ ఎప్పుడో నొక్కారు..ఈరోజే వేయకుంటే ఏమౌతుంది?
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరణ ఇవ్వండి
- జగన్ ప్రభుత్వానికి ఎన్నికల సంఘం సూటి ప్రశ్నలు




**అమరావతి, మహానాడు:**
పథకాల నగదు బదిలీకి సంబంధించి జగన్ ప్రభుత్వంపై కేంద్ర ఎన్నికల సంఘం ఘాటుగా స్పందించింది. నగదు జమ ఇప్పటి వరకు ఎందుకు చేయలేపోయారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిం చింది. ఇవాళే నగదు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించింది. పోలింగ్ తేదీకి ముందు నగదు బదిలీ ఎందుకు చేయాలనుకుంటున్నారో చెప్పాలంటూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం మరో లేఖ రాసింది. జనవరి 24 నుంచి మార్చి 24 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరణ ఇవ్వాలని తేల్చిచెప్పింది. ఒక్క రోజే నిధుల బదిలీ అవసరం ఎందుకొచ్చిందో తెలుసుకోవడానికేనని వ్యాఖ్యానిం చింది. ఇప్పటివరకు నగదు బదిలీ ఎందుకు చేయలేకపోయారో పోలింగ్ తేదీకి ముందు ఎందుకు ఇవ్వాలనుకుంటారో వివరిం చాలని ఆదేశించింది. ఈ ఐదేళ్లలో బటన్ నొక్కిన సమయానికి, నిధుల బదిలీకి మధ్య వ్యవధిని కోరింది. 'బటన్ నొక్కి చాలా వారాలైంది, ఇవాళే నిధులు జమ చేయకపోతే ఏమవుతుంది' అని ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘం ప్రశ్నించింది. నిధుల జమకు ఏప్రిల్, మే నెలలో కోడ్ ఇబ్బంది ఉంటుందని ముందే తెలుసు కదా అని సీఈసీ పేర్కొంది. వారాలపాటు ఆపి పోలింగ్ ముందురోజే జమ చేయక పోతే ఏమవుతుందని ప్రశ్నించింది. ఇవాళే జమ చేయాలన్న తేదీ ముందే నిర్ణయమైందా, ఉంటే వాటి పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది. మధ్యాహ్నం 3 గంటలలోపు సమాధానం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించిన ఈసీ నిధుల జమపై హైకోర్టు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదని లేఖలో పేర్కొంది.







# మంగళగిరిలో నందమూరి సుహాసిని ప్రచారం

- నారా లోకేష్‌ను గెలిపించాలని పిలుపు

**మంగళగిరి రూరల్:**
నారా లోకేష్‌కు మద్దతుగా శుక్రవారం మంగళగిరి రూరల్ చిన్నవడ్లపూడి గ్రామంలో నందమూరి సుహాసినితో పాటు లోకేష్ కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ముందుగా గ్రామస్థులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షోతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నందమూరి సుహాసిని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిరదని, అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

సేవ్ డెమొక్రసీ-సేవ్ అమరావతి కోసం అందరూ ముందుకు రావాలని కోరారు. కూటమి అభ్యర్థులు నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్‌లకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు.

# అయోధ్య రామాలయం బీజేపీ కట్టిందా?

- బొమ్మలు పంచితే కడుపు నిండుతుందా?
- ఆయన రాహుల్‌గాంధీ కాదు రాంగ్ గాంధీ
- హుస్నాబాద్ కార్నర్ మీటింగ్‌లో హరీష్‌రావు



**హుస్నాబాద్, మహానాడు:**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రసంగిం చారు. వికాసం కావాలంటే వినోద్ అన్న గెలవాలి. విధ్వంసం కావాలంటే కాంగ్రెస్, బీజేపీని గెలిపించాలని కోరారు. బీజేపీ పంచిన బొమ్మలను ఇంట్లో చూసి ఓటు వేస్తే కడుపు నిండు తుందా? పిల్లల జీవితాలు బాగవుతాయా? అయోధ్య రామాలయం బీజేపీ కట్టిందా? కాదు ట్రస్ట్ కట్టింది..ఆలయ నిర్మాణానికి నేనూ రూ.2 లక్షల విరాళం ఇచ్చాను. నిన్న హైదరా బాద్‌లో రాహుల్ గాంధీ సభ తుస్సుమంది. కాంగ్రెస్ వాళ్లు ఓటు అడిగితే నెలకు రూ.2500 బాకీపడ్డారని, ఐదు నెలలకు 12,500 ఇచ్చినాకనే ఓటు వేస్తామని అక్క చెల్లెల్లు చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి కంటే రాహుల్ గాంధీ ఎక్కువ అబద్ధాలు మాట్లాడున్నాడని,. ఆయన రాహుల్ గాంధీ కాదు రాంగ్ గాంధీ అని మండిపడ్డారు.

# జగన్‌కు ఇవే చివరి ఎన్నికలు

- మళ్లీ వస్తే భూములు తాకట్టు
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్




**కావలి:**
వైసీపీ అధినేత జగన్‌కు ఇవే చివరి ఎన్నికలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి. విల్సన్ అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటిపై రూ.10 లక్షలు అప్పు ఉందని అవి ఎలా తీరు తాయని నిలదీశారు.

పెన్షన్ల కోసం కార్యాలయాలు తనఖా పెట్టిన జగన్ మళ్లీ సీఎం అయితే తనఖా పెట్టడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పెట్టాడని అన్నారు. బీజేపీ కేంద్ర నిధుల స్మారకంగా నిర్మించిన పైలాన్‌ను రాత్రికి రాత్రి ధ్వంసం చేయించింది రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అని, దీనిపై ఎన్నికల సంఘం విచారణ చేయాలని కోరారు. పోలీసు అధికారులను కూడా శిక్షించాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్‌కుమార్, రాష్ట్ర మరో కార్యవర్గ సభ్యురాలు కె.కమలకుమారి, బీజేపీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీ, కావలి పట్టణ బీజేపీ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బీజేపీ రాష్ట్ర నాయకుడు బెల్లంకొండ మాల్యాద్రి, కావలి పట్టణ ప్రధాన కార్య దర్శి మందా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# నాని వర్సెస్ చిన్ని...అన్నదమ్ముల సవాల్

- అక్రమాస్తులు, కేసులపై నానికి చిన్ని సవాల్
- నీపై ఆరోపణలు నిరూపిస్తా...దమ్ముంటే నాపై నిరూపించు
- లేదంటే నీ అవినీతి, మోసాల చరిత్ర మొత్తం బయటపెడతా
- ఎంపీగా పదేళ్లలో ఏం చేశావో నగర ప్రజలకు చెప్పు
- నీపై కేసులు ఉన్నది వాస్తవం కాదా?

**విజయవాడ, మహానాడు:**
విజయవాడ టీడీపీ, వైసీపీ ఎంపీ అభ్యర్థులు, అన్నదమ్ముల్కెన కేశినేని చిన్ని, కేశినేని నానిల మధ్య మాటల యుద్ధం దుమారం రేపుతోంది. చిన్నిపై ఇటీవల నాని పలు ఆరోపణలు చేశారు. దీనికి కౌంటర్‌గా అక్రమాస్తులు, కేసులపై చిన్ని శుక్రవారం విలేఖరుల సమావేశంలో కౌంటర్ ఇచ్చారు. నీ అక్రమాలు నేను నిరూపిస్తా...దమ్ముంటే నాపై చేసిన ఆరోపణలు నిరూపించా లంటూ సవాల్ విసిరారు. నోరు అదుపులో పెట్టుకో..లేదంటే నీ అవినీతి, మోసాల చరిత్ర మొత్తం బయటపెడతా అంటూ హెచ్చరించారు. మేము భవిష్యత్తులో ఏం చేయబోతున్నాం, గతంలో ఏం చేశామో చెబుతున్నాం. కేశినేని నాని మాత్రం మాపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు.

### ఎంపీగా ఏం చేశావో చెప్పు?

ఎంపీగా విజయవాడ పార్లమెంటు పరిధిలో ఏం చేశావో చెప్పాలని నిలదీశారు. నా కారు నెంబర్, నా స్టిక్కర్ వాడాడు అంటారు.. తనపై అనేక కేసులు ఉన్నాయంటున్నాడు. దమ్ముంటే అవన్నీ నిరూపించి ఎన్నికల సంఘానికి చూపిం చాలని సవాల్ విసిరారు. ఫ్లైఓవర్ల నిర్మాణం నీ వల్ల జరిగిందా? కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకుండా నువ్వు ఒక్కడివే ఫ్లైఓవర్ కట్టావా? ఆనాడు సీఎంగా చంద్రబాబు స్థలాలు ఇచ్చి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఎంపీగా ఢల్లీ వెళ్లి వస్తే అవి నువ్వే చేసినట్లా? రైల్వే ప్రాజెక్టుల గురించి ఎప్పుడైనా మాట్లాడా వా? కరోనా సమయంలో అడ్రస్ లేకుండా ప్రజలను వదిలేసి వెళ్లిపోయావు. నీ ఆధ్వర్యంలో ఒక్క కొత్త ఆసుపత్రి అయినా తెచ్చావా?



### నీ అరాచకాలకు సాక్షిలోనే ఆధారాలు...

రాజకీయంగా ఎదుర్కోలేక ఎదుటి వాళ్లపై నిందలు వేస్తున్నావు. చాలెంజ్ చేస్తున్నా... నేను అడిగిన వాటికి సూటిగా జవాబు ఇచ్చే ధైర్యం నీకు ఉందా? పీవీపీపై నోరు పారేసుకుని నోటీసు అందుకోగానే కాళ్ల మీద పడిన వ్యక్తివి నీవు. నా మీద ఎటు వంటి కేసులు ఉన్నా నిరూపించు. అబద్ధాలతో బతకడం మాని వాస్తవాలు చెప్పు. ల్యాండ్ గ్రాబర్ అని ప్రచారం చేస్తున్నావు. ఎక్కడెక్కడ ఏమున్నాయో బయటపెట్టు. నీ ఆఫీస్ పక్కన స్థలం కబ్జా చేయాలని చూస్తే పోలీసులు అడ్డుకున్నారు. నీ అరాచకాలు, భూకబ్జాలపై నీ సాక్షితో సహా అన్ని మీడియా ల్లో ఆధారాలు ఉన్నాయి.

### నీపై కేసులు ఉంది వాస్తవం కాదా?

నేను 264 గ్రామాలు తిరిగి వాటి అభివృద్ధి, మౌలిక వసతులకు ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజలకు, నియోజకవర్గానికి ఏం చేస్తానో, ఏం చేయగలనో నేను చెబుతున్నా. దమ్ము, ధైర్యం ఉంటే మీడియా ముందుకు వచ్చి ఈ అభివృద్ధి చేశా, ప్రజలకు ఈ మంచి చేశా అని చెప్పు.. అవి లేవు కాబట్టే వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నావు. చిరంజీవి కన్నా గొప్ప నటుడు అని నాని నిరూపించుకున్నాడు. కలల రాజధాని అమరావతి వద్దు అని చెప్పడానికి సిగ్గు, శరం ఉందా. భూకబ్జాలు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వని చరిత్ర నీది. లేబర్ కోర్టులో నీపై కేసులు ఉంది వాస్తవం కాదా? మాకు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం. నేను ఎప్పుడూ చిరాకు పడను, నోరు పారేసుకోను. మూడేళ్లలో ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత ఖర్చుతో చేశా. కూటమి ప్రభుత్వం వచ్చాక నా పని తీరు మీరే చూస్తారు.

### నాని ట్రావెల్స్‌కు, లోకేష్‌కు సంబంధమేంటి?

బూతులు తిట్టే వాళ్లని, రాష్ట్రాన్ని నాశనం చేసే వాళ్లని ఓడిం చండి. నా ఆస్తుల విషయంలో నేను వైట్ పేపర్ పెడతా. నాకు బినామీ ఆస్తులు, కేసులు, అక్రమ అస్తులు ఉంటే ఆధారాలతో బయట పెట్టాని సవాల్ విసిరారు. నాని ట్రావెల్స్ మూయ డానికి, లోకేష్‌కు అసలు సంబంధం ఏమిటి? బస్సులు నడప లేక, జీతాలు ఇవ్వలేక మూసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు తిప్పాలని ప్రయత్నించి టాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై తిరగ బడిన వ్యక్తి నాని. చంద్రబాబు వాస్తవం తెలుసుకుని నానితో ఆ అధికారికి సారీ చెప్పించారు. కేశినేని ట్రావెల్ మూసివేతకు నాని అసమర్థత కారణం.

### మళ్లీ 34 కోట్లతో హోటల్ పెట్టాడు..

నేను దొంగ సంతకం పెట్టానంటున్న నాని..నాపై క్రిమినల్ కేసు పెట్టవచ్చు కదా. చెల్లి ఏదో మాట అన్నదని ఆమెపై రెండు కేసులు పెట్టాడు. కేశినేని మా ఇంటి పేరు..నాకు సర్వహ క్కులూ ఉన్నాయి. ప్రజా జీవితంలో నాని లాంటి వ్యక్తులు ఉండ కూడదు. సమాజానికే అది మంచిది కాదు. ఇటీవలి 34 కోట్లు అప్పు తీసుకుని ఒక హోటల్ కూడా నాని ప్రారంభించాడు. రాము, హేమంత్ పేరుతో హోటల్ ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆర్వోసీ ఇంటిమేషన్ లేదు..అంటే కుట్ర కోణమే కదా? అప్పులు ఎగ్గొట్టేలా, మళ్లీ లీజుకు కూడా ఇచ్చాడు. ఇటువంటి అవినీతి, అక్రమాలు చాలా ఉన్నాయి. వీళ్లా నాపై ఆరోపణలు చేసేది. నేను నిరూపిస్తా..దమ్ము ఉంటే వాళ్లు నా అక్రమాస్తులు, కేసులు నిరూపించాలని సవాల్ విసిరారు.

అమరావతి
కృష్ణా, గుంటూరు



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 11, మే 2024



# దళితులను నమ్మించి మోసగించిన జగన్

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- దళితులారా మేల్కోండి కరపత్రం విడుదల

**మంగళగిరి:**
దళితులను నమ్మించి మోసం చేసిన జగన్ రూ.4,038 వేల కోట్ల దళితుల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డా రు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం దళితులారా మేల్కోండి కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 27 దళిత పథకాలు రద్దు చేసి దళితుల సంక్షేమాన్ని తుంగలో తొక్కాడని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన దళిత బిడ్డకు గుండు కొట్టారు... మాస్క్ అడిగితే డాక్టర్‌ను చంపేశారు...దళిత ఆడబిడ్డలపై అత్యా చారాలు చేశారు, హత్యలు చేశారు...దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేశారు. దళితులపై ఇన్ని అరాచకాలు చేయిం చిన జగన్‌కు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీలరావు పాల్గొన్నారు.

# ఓటు విలువ తెలిపే ప్రతినిధి 2 సినిమా

- సినీనటుడు నారా రోహిత్

**పుట్టపర్తి:**
కూటమి గెలుపు కోసం సినీనటుడు నారా రోహిత్ రాష్ట్రవ్యాప్తంగా పర్యట స్తున్నారు. శుక్రవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువులో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో నారా రోహిత్ మాట్లాడారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రజల తరపు నుంచి ప్రశ్నించగల గొంతు జర్నలిస్టులది. సమాజం సజావుగా సాగాలంటే జర్నలిస్టు పాత్ర ముఖ్యమై నది. ప్రతినిధి-2 సినిమాలో జర్నలిస్టు పాత్ర నేను పోషించడం నాకు చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర భవిష్యత్తు ఎలా మార్చగలదో ఈ సినిమా ద్వారా ప్రజలకు సందేశ మిచ్చాం. ఓటు విలువ, ఓటు అందరి భవిష్యత్తులను ఎలా మార్చగలదో ఇందులో చూపించి నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయ ణరావు, తాడికొండ సాయికృష్ణ పాల్గొన్నారు.



# ల్యాండ్ టైట్లింగ్ జీవో కాపీల దహనం

**కొత్తపేట,మహానాడు:**
కొత్తపేట మండలం ఏనుగు మహల్‌లో ల్యాండ్ టైటిలింగ్ చట్టం జీవో కాపీలను కూటమి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యా నందరావు మాట్లాడుతూ ప్రజల భూములను దోచుకునేందుకు జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని తెలిపారు.

ఈ చట్టం వల్ల 2020 ఏప్రిల్ నుంచి 2023 మే వరకు రెవెన్యూ శాఖకు వచ్చిన భూ సంబంధిత ఫిర్యాదులు 1.34 లక్షలు అని తెలిపారు.



# పోస్టల్ బ్యాలెట్‌ను మే 12 వరకు పొడిగించాలి

- చంద్రబాబుపై వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యలు సరికావు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి:**
ఇంకా కొంతమంది ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకుంటున్నందు వల్ల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను మే 12 వరకు పొడిగించి వారికి ఓటు అవకాశం కల్పించాలని శు క్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మ అవగాహన లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఎన్నికల సంఘానికి, హైకోర్టుకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న వ్యవహారంలో చంద్రబాబుకు ఏమి సంబంధం ఉందని ప్రశ్నించారు.




సభ్యతగా మాట్లాడాలని హితవుపలికారు. సమావేశంలో ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తెదెపా బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, తెదెపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరి అఖిల్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# వినుకొండ అభ్యర్థి జీవీ ముమ్మర ప్రచారం

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం గాంధీనగర్, సాయి నగర్, తిమ్మాపు రం, రాముడుపాలెం గ్రామాలలో శుక్రవారం వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు ముమ్మర ప్రచారం నిర్వహించారు.

సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొరపాటు చేస్తే భవిష్యత్ అంధకారమే...

- ఆలోచించి ఓటు వేయాలి
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
తాకట్టు పెట్టేవి ఏమీ లేక మన ఆస్తులపై జగన్మోహన్ రెడ్డి కన్నేశాడు.. ప్రజలారా పారా హుషార్..ఆలోచించి ఓటు వేయా లని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. పరిపాలన చేతగాని దద్దమ్మ ముఖ్య మంత్రి ఏకంగా రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు చేశాడు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో రాష్ట్రం రెండున్నర లక్షల కోట్ల అప్పు ఉంటేనే గగ్గోలు పెట్టిన వైకాపా నాయకులు ఇప్పు డు జగన్ చేసిన రూ.13 లక్షల కోట్ల అప్పుపై స్పందించాలన్నారు. ఇక అప్పులు చేయడా నికి ఏమీ లేక ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమల్లోకి తెచ్చాడు. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి పేద పెత్తందారుకు ఓటుతో ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.



పొరపాటు చేస్తే మీ భూమి, స్థలం మీది కాదు...ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనాసురుడిని ఓటుతో అంతమొందిద్దాం

- సంహారానికి మే 13న ముహూర్తం ఖరారు
- అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలి
- బ్రాహ్మణ చైతన్య వేదిక, అర్చక సేవా సంఘం పిలుపు

**అమరావతి:**
జగనాసురుడి పాలనను ఓటుతో అంతమొందిద్దామని బ్రాహ్మణ చైతన్య వేదిక, అర్చక సేవా సంఘం పిలుపునిచ్చారు. బ్రాహ్మణ చైతన్య వేదిక, అర్చక సేవా సంఘం సంయు క్తంగా బ్రాడీపేట 4/9 రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ, అర్చక సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి పాల్గొని మాట్లాడారు. త్రేతాయుగంలో వివిధ రూపాల్లో దేవళ్లు అవతారాలు ఎత్తి రాక్షసులను సంహరించే వారని, అలానే ఈ కలియు గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ అనే రాక్షస మనస్తత్వం ఉన్న వ్యక్తి క్రూర రాక్షస పరిపాలన కొనసాగించాడని అని వర్గాల వారు నష్టపోయారన్నారు. ఆ త్రిమూ ర్తులు ఎన్నికల రూపంలో ప్రజల చేతిలో ఈ రాక్షసుడిని అంతమొందించేందుకు ఈనెల 13 తేదీన ముహూర్తం ఖరారు చేశారని, అందువల్ల ఓటు అనే ఆయుధంతో ఈ జగనాసురు డిని అంతమొందించాలని పిలుపునిచ్చారు.

ఈ జగనాసురుడి పాలనలో మా బ్రాహ్మణ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఆలయాలపైన దాడులు జరిగాయన్నా రు. వంశపారంపర్య అర్చకులకు సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విధివిధానాలు రూపకల్పన చేస్తానని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50 వేల దేవాలయాల అర్చకులను, వారి




కుటుంబసభ్యులను మోసం చేసిందని, ఈ ఉసురు తప్పకుండా జగనాసురుడికి తగిలి తీరుతుందని శపించారు.

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కొప్పర్తి సీతారమేష్, బొడ్డుపల్లి శ్రీనివాసు, నల్గొండ రాధాకృష్ణమూర్తి బందా శశిధర్, వేదాంతం శ్రీనివాస్, ప్రతాప ప్రసాద్, లంకా రవి, ఐలూరి శ్రీనివాస్, వడ్డమాను ప్రసాద్, చిలుమూరు ఫణి ఐలూరి నాని తదితరులు పాల్గొన్నారు.

# చదలవాడ సమక్షంలో టీడీపీలోకి చేరికలు

**నరసరావుపేట రూరల్:**
వైసీపీ పాలన నచ్చక నరసరావుపేట నియోజకవర్గంలో పెద్దఎ త్తున టీడీపీలో చేరుతున్నారు. నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామానికి చెంది న పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, సంఘం డెయిరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు, కపిలవాయి విజయ్‌కుమార్, బండారుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కూటమిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేద్దాం

- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి
- దొనకొండ మండలంలో ప్రచారం

**దర్శి, మహానాడు:**
దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం మల్లంపేట, బాదాపురం, ఎర్రబాలెం గ్రామా లలో శుక్రవారం దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపా రావు, మాజీ ఇన్‌చార్జ్ పమిడి రమేష్ ప్రచారం నిర్వహించారు. కరువు రక్కసి విముక్తి కోసం, వలస నివారణ కోసం చంద్రన్నకు ఓటేద్దాం... అభివృద్ధి పథంలో నడుద్దామని పిలుపునిచ్చారు. దొనకొండ మండలం తాగు, సాగునీరు లేక కనీస మౌలిక వసతులకు దూరంగా ఉంది. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలుగొండ నీటి ని రప్పించి తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తామని తెలిపారు. దొనకొండను పారిశ్రామిక నగరంగా



తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం

- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్

**విజయవాడ, మహానాడు:**
కేంద్రం బీసీలకు నిధులు విడుదల చేస్తుంటే వాటిని పక్కదారి పట్టించారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 56 కుల కార్పొరేషన్లు పెట్టిన జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా అవమానించారన్నారు. బీసీ సబ్‌ప్లాన్ నిధుల మీద వైసీపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినం బాలకృష్ణ గౌడ్, బి.ఎస్.కె.




పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి శివలలిత, కె.సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.





# ల్యాండ్ టైటిలింగ్ జీవో కాపీల దహనం

గుంటూరు/సత్తెనపల్లి, మహానాడు: గుంటూరు, సత్తెనపల్లిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవోకు సంబంధించిన కాపీలను శుక్రవారం కూటమి నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ కన్నా కార్యాలయంలో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ..**

గుంటూరు: స్థానిక పార్లమెంటరీ కార్యాలయం వద్ద శుక్రవారం గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో కాపీలను దహనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, తాడిశెట్టి మురళి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.


జనం గుండె చప్పుడు
మహానాడు
8
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 11, మే 2024


# విజయవాడలో వైసీపీకి ఎదురుదెబ్బ

- టీడీపీలోకి పెద్దఎత్తున ముస్లిం మహిళలు



విజయవాడ: విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ పతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా ఆధ్వర్యంలో వైసీపీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి షేక్ ఆషా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు మద్దతుగా 56వ డివిజన్ ఆర్.ఆర్.పేటకు చెందిన దాదాపు 350 మంది మైనార్టీ మహిళలు కూడా చేరారు. వారికి విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సల్మా, లక్ష్మి, షాహేదా, షేక్ నసీమా, నూర్జహాన్, లాల్ బీ తదితరులు ఉన్నారు.

# బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ ఐఏఎస్, ఐపీఎస్‌లు లేరు

- కాంగ్రెస్ వస్తే వారికి రిజర్వేషన్ ప్రకారం పోస్టులు
- టెంపోలలో డబ్బులొస్తే ఎందుకు పట్టుకోలేదు?
- ఈడీ, సీబీఐ, ఐటీ మీవే కదా...మోదీ
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు

హైదరాబాద్, మహానాడు: హిందు మహిళల మంగళ సూత్రాలు లాక్కొని ముస్లింలకు పంచుతా... రిజర్వేషన్లు తొలగిస్తా అని మోదీ అంటున్నాడు. బీజేపీ ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎస్‌లలో ఎస్సీ, ఎస్టీ అధికారులు లేరు. మేము అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం వాళ్లకు పోస్టులు కేటాయిస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. గాంధీభవనలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు 50 శాతం రిజర్వే షన్లు కల్పిస్తాం. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తాం. లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తాం. యువతకు 30 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తాం. కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి మోదీ, అమిత్ షాలకు భయం పట్టుకుంది. కాంగ్రెస్‌కు టెంపోలో డబ్బులు వస్తున్నాయంటున్నారు. మోదీ దగ్గర ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు ఉన్నాయి కదా వాటిని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. మంగళ సూత్రాల గురించి, మటన్, చికెన్‌ల గురించి మాట్లాడుతూ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ఇచ్చాం..ఐదు అమలు చేస్తున్నాం. ఎన్నికల కోడ్ కాగానే మరో గ్యారంటీ అమలు చేస్తాంమని తెలిపారు. రైతు బంధు, అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు




వెంటనే చెల్లిస్తాం.

పదేళ్లలో బీజేపీ తెలంగాణకు ఏమీ చేయలేదు.. కాంగ్రెస్ కట్టించిన ప్రాజెక్టులు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని ఎదుర్కోలేకే ఫేక్ వీడియోలు: పెమ్మసాని

గుంటూరు: వైసీపీ శ్రేణులు ఫేక్ వాయిస్ రికార్డులు, వీడియోలు పెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని సీనియర్ అడ్వకేట్లను పెమ్మసాని, గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థులు నసీర్ అహ్మద్ పిడుగురాళ్ల మాధవి స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు. గుంటూరులో వైద్య విద్యార్థులకు, అడ్వకేట్లకు సంబంధిత కాలేజీలు, కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం రాగానే తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.

### ప్రత్తిపాడు మండలంలో ప్రచారం

గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారంలో భాగంగా ప్రత్తిపాడు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బూర్ల



రామాంజనేయులుతో కలిసి ప్రత్తిపాడు మండలంలో శుక్రవారం పర్యటించారు. యనమదల, ఈదుల పాలెం, చినకొండ్రుపాడు, రావిపాటి వారి పాలెం, ప్రత్తిపాడు, పెదగొట్టిపాడు గ్రామాల్లో వారి పర్యటన సాగింది. నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, బీసీ టీడీపీ నాయకులు నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కి ఓటేస్తే మెడకు ఉరేసినట్లే

(మొదటిపేజీ తరువాయి..)

అరాచకానికి ప్రభుత్వం పరాకాష్ట.

రాష్ట్రాన్ని ఒక అహంకారి, సైకో, విధ్వంసకారుడు, దోపిడీదారుడు పాలన చేస్తున్నారు. జగన్ ను రఘురామకృష్ణ రాజు విబేధించారని చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎంపీని ఇబ్బందులకు గురి చేశారు. సీబీసీఐడీ అరెస్ట్ చేసి టార్చర్ పెట్టి వీడియో పెట్టి సైకో సీఎం ఇంట్లో నుంచి చూస్తారు. మేం



రాత్రంతా మేలుకొని సుప్రీం కోర్టులో కేసులు వేశాం. ఆయనను కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేశాం. జగన్ ఒక సైకో అనిచెప్పడానికి రఘురాంకృష్ణరాజుపై జరిగిన దాడే ఉదాహరణ. ఒక ఎంపీని పార్లమెంట్ నియోజకవర్గానికి రానివ్వకుండా అడ్డుకున్నారు.

### అన్ని ధరలను ఆకాశనంటించారు

ఎన్నికలు ఇక మూడు రోజులే పోలింగ్ స్టేషన్లు



దద్దరిల్లిపోవాలి. ఎండ ఉందని ఇంట్లో పడుకుంటే మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. రూ.10 ఇచ్చి రూ.100 ప్రజల నుంచి లాక్కుంటున్నారు. ప్రజల ఆస్థులను కొల్లగొట్టి రూ.1000 దోచుకున్న బందిపోటు జగన్. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, కరెంట్ చార్జీలు, పన్నులు ధరలు పెరిగిపోయాయాలి. రూ.60 క్వార్టర్ బాటిల్ రూ.200 పెరిగింది. అన్ని జగ్గూభాయ్ బ్రాండ్లే. ఒక క్వార్టర్ తాగితే కిక్కు రాదు, రెండో క్వార్టర్ తాగితే కడుపులో మంట పెరుగుతుంది.

### పట్టాదారు పాసుపుస్తకంపై రాజముద్ర స్థానంలో జగన్ బొమ్మ ఎందుకు?

ఉండి:- అన్ని కుంభకోణాలకు పాల్పడుతున్నారు. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.1000 ఇప్పుడు రూ.5000 పెంచారు. 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టన కొట్టారు. నాశిరకం





మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచారు. మట్టి, భూమి, భూగర్భ ఖనిజ సంపద, ఆస్తులు కొట్టేసిన వ్యక్తి జలగ జగన్. మీ భూమి మీదా? పట్టాదారు పాసుపుస్తకం మీద ఉండాల్సింది ప్రభుత్వ రాజముద్ర. కాని దీని మీద జగన్ ఫోటో ఎందుకు ఉంది? అంటే జగన్ రెడ్డి నా అంటే నాశనం చేస్తారనే అర్థం. నా ఎస్సీలంటూనే దళితులను చంపి డోర్ డెలివరి చేశారు. నా బీసీ అంటే స్కీములన్ని రద్దు చేశారు. మీ బిడ్డ అంటూనే మీ భూములు కాజేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాసుపుసక్తం మీద జగన్ బొమ్మ తీసేసి ప్రభుత్వ రాజముద్ర వేయిస్తాను.

### జగన్ వస్తే మీ భూమి మీది కాదు

మీ భూమి తాకట్టు పెట్టి జగన్ ఇష్టప్రకారం చేసుకుంటారంటా? టైటిల్ రిజిస్టర్ అనే జగన్ గుమస్తాను పెట్టి మీ ఆస్తులన్ని ఆయన కంట్రోల్ లో పెట్టుకుంటారు. ఎవరవైనా ఈ భూమి నాది అంటే వాటిని డిస్ ప్యూట్ కి పంపిస్తారు. ఇప్పటికే కొంత మంది భూ రికార్డులు మారుస్తున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ తిరిగితే ప్రజల భూములు గోవిందా గోవిందా? మీ మెడకు ఉరి వెయ్యాలని జగన్ ఆలోచించారు. కాని ప్రజలు ఫ్యాన్ కి ఉరి వెయ్యాలి. మీ భూమి మీది కావాలంటే కూటమి అధికారంలోకి రావాలి. మొదటి సంతకం డీఎస్సీ, రెండో సంతకం జగన్ ల్యాండ్ గ్రాయింగ్ చట్టాన్ని రద్దు చేస్తాను. ఈ చట్టాన్ని ఈ రోజు సాయంత్రం మీ ఊర్లో కాల్చేయండి. రాష్ట్రంలో దొంగలు పడ్డారు. ఏదైనా ప్రశ్నిస్తే గొడ్డలి పంపిస్తారు, పోలీస్ స్టేషన్లో టార్చర్ పెడతారు.

### జగన్ ఒక్క హామీ నెరవేర్చ లేదు

నేను ఉండి రాకపోయినా ప్రజలు మమ్మల్ని గెలిపిస్తారు. జలగ పచ్చి మోసగాడు. మద్యపాన నిషేదం చేశాకే ఓటు అడుగుతానన్నాడు. చేశాడా? ఓటు అడిగే హక్కు ఉందా? సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తానన్నాడు చేశాడా? ఓటు అడిగే హక్కు ఉందా? విద్యుత్ చార్జీలు పెరగవని చెప్పి 9 సార్లు పెంచాడు? ఓటు అడిగే హక్కు ఉందా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? ఓటు అడిగే హక్కు ఉందా? జాబు రావాలంటే బాబు రావాలి. చెత్త పన్ను రద్దు చేస్తాం.

### నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా బాగు చేస్తాం

ఆకువీడును అభివృద్ధి చేస్తాం. డ్రైనేజ్ వ్యవస్థపై స్లాబ్ లు వేయిస్తాం. రైల్వే లైన్ పై ఫ్లైఓవర్, అండర్ బ్రిడ్జ్ కడతాం. పరిశ్రమైన పట్టణంగా ఆకువీడును తయారు చేస్తాం. ఆక్వాకల్చర్ పడకేసింది. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా రైతులకు రూ.1.50 కరెంట్ ఇచ్చే బాధ్యత నాది. ఆక్వారంగాన్ని అభివృద్ధి చేస్తాం. ఏరియేటర్లు సబ్సిడీపై ఇస్తాం. గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లన్ని వేయిస్తాం. రాష్ట్రానికి సైకో నుంచి విముక్తి కలగాలని ప్రత్యేకంగా ఉండి నుంచి సందేశం ఇచ్చేందుకు వచ్చాను. ఓటుకు రూ.5వేలు, రూ.10వేలు ఇచ్చేందుకు వైసీపీ సిద్ధపడింది. ఆ పాపిస్టి డబ్బు తీసుకుంటే మీ జీవితాలు బాగుపడవు. ఫ్యాన్‌కి ఓటేస్తే మెడకు ఉరేసుకున్నట్టే.



జనం గుండె చప్పుడు
# మహానాడు
9
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 11, మే 2024



# జగన్ రెడ్డి పల్నాడును రక్తంతో తడిపేశాడు

- పల్నాడుకు నీరివ్వాలని నేను తాపత్రయపడ్డా
- పల్నాడులో పసుపు జెండా నిలబెట్టడం కోసం ప్రాణాలొదిలిన వారిని ఎన్నటికీ మరచిపోను
- వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడుకు నీళ్లిస్తాం
- మైనార్టీలకు అండగా నిలిచింది తెలుగుదేశమే
- ప్రజల ఆస్తుల్ని కబ్జా చేయాలనే లక్ష్యంతోనే జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు
- మన ఆస్తులకు ఉరి బిగించాలనుకున్న జగన్ పార్టీకి మనం ఉరితాడు బిగించాలి
- తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు
- వర్షం కారణంగా మాచర్ల సభకు హెలికాప్టర్‌లో వెళ్లలేకపోయిన చంద్రబాబు
- తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి లైవ్ ద్వారా ఒంగోలు నుంచి చంద్రబాబు ప్రసంగం

మాచర్ల :
పౌరుషాల గడ్డ పల్నాడు ప్రజలందరికీ వందనం. ఐదేళ్ల జగన్ రెడ్డి అరాచకంపై ఆవేదన, కసి ఉంది. జగన్ రెడ్డిని ఓడించాలనే ఆవేశం మీలో ఉంది. ఆ ఆవేశం తిరుగుబాటుగా కనిపిస్తోంది. పల్నాడు ప్రాంతంలో పసుపు జెండా నిలబెట్టడం కోసం మన కార్యకర్తలు చేసిన త్యాగాలు మరచిపోలేను. వారు విడిచిన ప్రాణాలను కూడా మరచిపోను. ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య, జల్లయ్య లాంటి కార్యకర్తలకు ఈ వేదికగా నివాళులర్పిస్తున్నా. చంద్రయ్య పీకపై కత్తి పెట్టి జై జగన్ అంటే వదిలేస్తామన్నా అతను మాట వినకుండా ప్రాణాలొదిలాడు.

అలాంటి వ్యక్తిని నేను ఎప్పుడూ మరచిపోను. ఒక కార్యకర్త పార్టీని ఎంతగా ప్రేమిస్తాడో ఇది ఒక ఉదాహరణ మాత్రమే. పల్నాడు ప్రాంతంలో 30 మంది టీడీపీ కార్యకర్తల్ని ఈ వైసీపీ రౌడీలు పొట్టన పెట్టుకున్నారు. అయినా ఏ కార్యకర్తా వెనక్కి తగ్గలేదు. ఇప్పటికీ జెండా పట్టుకుని గర్వంగా తిరుగుతున్నారు. ఇలాంటి ప్రాంతంలో వైసీపీ రౌడీ మూకల్ని తరిమికొట్టి.. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బ్రహ్మారెడ్డి గెలుస్తున్నారు. పల్నాడులో తిరిగి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతాను. అభివృద్ధే ధ్యేయంగా పని చేసే మరో నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు. రైతులకు మేలు చేయాలి. నీళ్లిచ్చి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేయాలని తపిస్తున్నారు. వారికి తోడ్పాటు అందించే బాధ్యత నేను తీసుకుంటాను. మాచర్లలో సైకిల్ గుర్తుపై ఓటేసి.. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల్ని గెలిపించాలి.

పల్నాడు ప్రాంతంలో ముస్లిం సోదరులున్నారు. బీజేపీతో కలిసినందున ముస్లింలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్డీఏలో ఉన్నాం. గతంలో ఎవరూ చేయలేనంత మేలు అప్పుడు చేశాం. 2014-19 మధ్య కూడా చేశాం. ఉర్దూ యూనివర్శిటీలు, రెండో భాషగా ఉర్దూని ప్రకటించింది తెలుగుదేశమే. హజ్ హౌస్ కట్టించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. రాష్ట్రం విడిపోయిన తర్వాత మైనార్టీలకు అండగా నిలిచింది తెలుగుదేశమే. ఎవరూ చేయలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించాం.

దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, మౌజం ఇమాంలకు గౌరవ వేతనాలు లాంటి ఎన్నో పథకాలతో తోడుగా నిలిచాం. కానీ అన్ని పథకాలు రద్దు చేసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించిందే తెలుగుదేశం. తర్వాత వాటిని కాపాడుతూ వచ్చాం. ఇప్పుడు



వాటిని రద్దు చేయాలని జగన్ రెడ్డి ఆర్.కృష్ణయ్య ద్వారా కోర్టుకు వెళ్లిన దుర్మార్గుడు. అలాంటి వ్యక్తి రిజర్వేషన్లు రద్దు చేస్తారని చెప్పడం హాస్యాస్పదం.దేశంలోని మత పెద్దలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతివ్వడం సంతోషకరం. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మత సామరస్యం పాటించిందని, ముస్లింల హక్కులు కాపాడేది కూడా తెలుగుదేశమేనని వారంతా చెబుతున్నారు.

విధ్వంసకారుడు, దోపిడీదారుడు, సైకో ఏకమైతే ఈ జగన్ రెడ్డి. పల్నాడులో ప్రజలంతా సంతోషంగా ఉండాలి. పంటలతో పచ్చగా ఉండాలని మేము తపిస్తే.. జగన్ రెడ్డి పల్నాడును రక్తంతో తడిపేశాడు. రామకృష్ణారెడ్డి మాచర్లలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పోలీసుల్ని అడ్డం పెట్టుకుని హత్యా రాజకీయాలకు, హింసకు తెరలేపాడు. తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు తగులబెట్టాడు. ఇళ్లల్లో దూరి దాడులు చేశాడు. కత్తి పట్టిన వాడు కత్తితోనే పోతాడనే విషయాన్ని వైసీపీలోని ఫ్యాక్షనిస్టులు గుర్తుంచుకోవాలి. రౌడీ రాజకీయాల్ని తుదముట్టిస్తా. మిస్టర్.... నీ కథలు కట్టి పెట్టు. గతంలో ఆత్మకూరు నుండి ప్రజలు గ్రామాలు వదిలి పారిపోతే.. వారిని తీసుకొచ్చేందుకు వెళ్తుంటే నా ఇంటి గేటుకు తాళ్లు కట్టి అడ్డుకున్నారు. ఆ రోజు నా ఇంటి గేటుకు కట్టిన తాళ్లే నేడు మీ ప్రభుత్వానికి ఉరితాళ్లు కాబోతున్నాయి.

మాచర్ల మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణకు వెళ్లిన తెలుగు దేశం పార్టీ నాయకులు బుద్దా వెంకన్నలపై హత్యాయత్నం చేశారు. ఇలాంటి అరాచకాలను సహించను. మాచర్లలో తిరుగు బాటు మొదలైంది. విప్లవంగా మారుతోంది. ప్రతి ఒక్క ఘటనకూ ఒక రిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నా. నేను కన్నెర్ర చేసి ఉంటే ఈ రాజకీయ రౌడీల పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలి. చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు. నమ్మి ఓట్లేసిన పల్నాడు ప్రాంతానికి ఈ సైకోలు ఏం చేశారో సమాధానం చెప్పగలరా?

పల్నాడు ప్రాంతానికి నీరు ఇవ్వలేకపోయారు. ఉద్యోగాలివ్వలేదు. పరిశ్రమలు లేవు, కనీసం రోడ్లు కూడా వేయలేకపోయాడు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గోదావరి నీరు కృష్ణా డెల్టాకు తెచ్చి సాగర్ కుడి కాల్వకు తేవాలని ప్రయత్నించాం. వైకుంఠపురం బ్యారేజీ కట్టి రైట్ మెయిన్ కెనాల్ కి నీరివ్వాలని ప్రణాళికలు రూపందించాం. దాన్ని నాశనం చేసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద వరికపుడిశల వద్ద లిఫ్ట్ మంజూరు



చేశాం. నిధులు కూడా కేటాయించాం. దాన్ని జగన్ రెడ్డి రద్దు చేసి మరోసార పునాదులేసి ప్రాజెక్టుని పాడు చేశాడు.

జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల్ని లాక్కోవడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని ఒకటి తెచ్చాడు. పట్టాదారు పాస్ పుస్తకాన్ని చూడండి. మీ పట్టాదారు పాస్ పుస్తకంపై జగన్ రెడ్డి ఫోటో ఏంటి? మీ తండ్రి ఇచ్చిన ఆస్తిపై, మీరు కష్టబడి సంపాదించుకున్న ఆస్తిపై ఈ తుగ్లక్ ఫోటో ఏంటి? అతనేదో మీకు భమి దానం చేసినట్లు మీరు దానం తీసుకున్నట్లు ప్రవర్తిస్తున్నాడు. ఇప్పటికే జగన్ రెడ్డి వచ్చాక రౌడీయిజం, దోపిడీలు పెరిగిపోయాయి. ఇలాంటి అరాచకాల్లో రామకృష్ణారెడ్డి పీహెచ్డీ చేశాడు.

రాష్ట్రంలోని ప్రజలందరి ఆస్తులు కబ్జా చేయాలనే ఆలోచన నుండి పుట్టిందే ఈ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్. మొన్నీ మధ్యే ఒంటిమిట్టలో ఒక వ్యక్తికి సంబంధించిన భూమి కబ్జా చేయడంతో.. కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది. ఈ యాక్ట్ ఏమాత్రం కూడా ఆమోదయోగ్యం కాదు. మన మెడలకు ఉరితాడు వేసేందుకు ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి పార్టీకి ఉరితాడు వేయాలి. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి. నా తండ్రి, నా తాత నుండి నాకు వచ్చిన భూమిపై నీ ఫోటో వేసుకోవాల్సిన హక్కు ఎవరిచ్చారు? గులాంగిరీ చేస్తామంటే ప్రజలు సహించబోరు. కూటమి అధికారంలోకి రాగానే రెండో సంతకంతో చట్టాన్ని రద్దు చేస్తా. పట్టాదారు పాస్ పుస్తకంపై రాజముద్ర వేసి అందించి తీరుతాను. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించండి.

ప్రజల కోసం పని చేసే నాయకులు లావు శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డిని గెలిపించండి. గెలిచిన వెంటనే మాచర్లకు వస్తాను. కుప్పం నియోజకవర్గంతో సమానంగా మాచర్లను చూసుకుంటా. అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. ఎండగా ఉందని, ఏమైపోతుందని ఎవరూ అశ్రద్ధ చూపొద్దు. ప్రతి ఒక్కరూ ఓటు వేయండి. ఆ ఓటు కూటమికి వేసి భవిష్యత్తుకు పునాదులు వేద్దాం. ఉదయం 10 లోగా మన ఓట్లన్నీ పోల్ అయ్యేలా చూడాలి. కావాలని గొడవలు పెట్టుకుని ఓటింగ్ తగ్గించేందుకు కుట్రలు చేస్తారు. వారి కుట్రల్ని తిప్పి కొడదాం. నిన్న ఉద్యోగుల ఓటింగులో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అదే స్ఫూర్తితో కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నా.

# ప్రజల కోసం.. ప్రజల మధ్య.. ప్రజాగళమై

- గత మూడేళ్లుగా నిరంతరం ప్రజల మధ్య చంద్రబాబు
- అలుపెరుగని యాత్రలు, సభలతో ప్రజలను ఆశ్చర్యపరచిన తెదేపా అధినేత
- గత 46 రోజుల్లో 89 ప్రజాగళం భారీ సభలు
- గత నాలుగు నెలల్లో 114 నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు
- రా కదలి రా, ఇదేం ఖర్మ రాష్ట్రానికి, బాదుడే బాదుడు లతో చైతన్యయాత్రలు
- ఉమ్మడి కూటమి నేతల సభలతో ప్రజల్లో జోష్ పెంచిన చంద్రబాబు
- శుక్రవారం 5 ప్రజాగళం సభలు
- నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

మంగళగిరి,మహానాడు:
వయసుతో నిమిత్తం లేకుండా, అనువుకాని వాతావరణాన్ని పట్టించుకోకుండా గత మూడేళ్లకు పైగా తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గత మూడేళ్లకు పైగా నిరంతరం ప్రజల కోసం, ప్రజల మధ్యే గడిపి తానే ప్రజాగళమై రాష్ట్ర ప్రజలను ఆశ్చర్యచకితులను చేశారు. 2020లో ప్రబలిన కరోనా 2021లో తగ్గు ముఖం పట్టినప్పటినుంచి చంద్రబాబు ఇంట్లో కంటే వీధుల్లోనే ఎక్కువ కాలం గడిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విధ్వంసమౌతున్న తీరు, ప్రజల ఇక్కట్లను గమనించి చలించిపోయిన చంద్రబాబు నిత్యం ప్రజల్లోనే ఉండి వారికి బాసటగా నిలవాలని తీర్మానించుకొని, ప్రజలను చైతన్యం చేస్తూ, వారిలో ధైర్యాన్ని నింపుతూ గడిపారు.

## ప్రజాగళం

ఎన్నికల ప్రకటన మార్చి 16న వెలువడగా అదే నెల 27 నుంచి ప్రజాగళం పేరుతో రాష్ట్ర వ్యాప్త పర్యటనకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. గత 46 రోజుల్లో 89 శాసనసభ నియోజక వర్గాల్లో జరిగిన భారీ సభల్లో ప్రసంగించారు. రోజుకి కనీసంగా రెండు సభలతో ప్రారంభించి శుక్రవారంనాడు 5 సభల్లో పాల్గొని రికార్డు సృష్టించారు. ఈ సభలన్నింటికి రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది.

2014-19 కాలంలో నాటి రాష్ట్ర పరిస్థితి, గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో నేటి రాష్ట్ర పరిస్థితిని సవివరంగా వివరించి.. రాష్ట్ర విధ్వంసానికి కారణాలు, పునర్నిర్మాణ మార్గాలు, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు వివేకంతో తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. సభికులకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టుతూ, పదునైన వ్యాఖ్యలు, చలోక్తులతో ప్రజలను ఆకట్టుకున్నారు.

ప్రజాగళం సభల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లతో ఉమ్మడి సభలు, రోడ్ షోలు



నిర్వహించి ఎన్నికల్లో కూటమి విజయ ఆవశ్యకతను వివరించి ఆ దిశగా ప్రజలను ప్రభావితం చేయగలిగారు. ప్రజాగళం సభలు విజయవంతమైన తీరు రాష్ట్రంలో కూటమి విజయం తథ్యమనే భావనను ప్రజల్లో కల్పించింది.

## రా.. కదలి రా... అని ప్రజలకు పిలుపు

ఈ సంవత్సరం జనవరి 5 నుంచి రాష్ట్రంలోని 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగిన రోడ్ షోలు, భారీ సభల్లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విధ్వంసక కబంద హస్తాల నుంచి రాష్ట్ర విముక్తి కొరకు ప్రజలంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి కారణాలను వివరిస్తూ ప్రజలు తమ భవిష్యత్తును తమ చేతుల్లోకే తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ ఏడాది మొదటి 5 నెలల్లో రా.. కదలి రా.., ప్రజాగళం సభలు కలిపి నాలుగు నెలల్లో చంద్రబాబు 114 నియోజకవర్గాల్లో పర్యటించారు.

## సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై ప్రజల్లోకి...

రాష్ట్ర సమగ్ర వికాసానికి బలమైన వ్యవసాయ రంగం ఆవశ్యకతను తొలి నాళ్ల నుంచి గుర్తించిన చంద్రబాబు గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసమైన తీరుపై తీవ్ర కలత చెందారు. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం కలిగించటానికి 2023 ఆగస్టులో ఏకధాటిగా పది రోజులపాటు రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో తన హయాంలో సాగునీటి ప్రాజెక్టుల అమలు తీరు, జగన్ రెడ్డి పాలనలో జరిగిన నిర్లక్ష్యాన్ని ఆధారాలతో సహా ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు వివరించి సాగునీటి ప్రాజెక్టుల



నిర్లక్ష్యంతో రాష్ట్రం ఏ విధంగా నష్టపోయిందో ప్రజలకు వివరించారు. పలు ప్రాజెక్టుల నిర్మాణ దశలను స్వయంగా పరిశీలించారు. సాగునీటి ప్రాజెక్టులపై ప్రజల్లో చంద్రబాబు కలిగించిన చైతన్యం, ప్రజా స్పందనలను చూసి కలవరపడిన జగన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబును గత సెప్టెంబర్ 9న అరెస్టు చేసి 52 రోజులపాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో అక్రమంగా నిర్భందించింది. దీంతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పతనం ప్రారంభమైందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. జైలు నుంచి విడుదల అయిన చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకోవటానికి 14 గంటలు పట్టిన వైనం, దారి పొడవునా ప్రజల స్పందన రాష్ట్ర రాజకీయాల్లో సునామీని సృష్టించింది. విడుదల అయిన వెంటనే చంద్రబాబు మళ్లీ రోడ్డు బాటన నిరంతరం ప్రజలతో మమేకమ్యారు.

## ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

ఈ నినాదంతో 2023లో 29 శాసనసభ నియోజకవర్గాల్లో



ప్రజా చైతన్య యాత్రలు చేసి జగన్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యంతోపాటు పలు రంగాలు, వ్యవస్థలు పతనమైన తీరును వివరించి.. బాధల్లో ఉన్న ప్రజలతో తన ఆవేదనను, ఆగ్రహాన్ని వెల్లడించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న పేరు ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయింది. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితుల్లో ఈ పేరు అద్దంపట్టిందని ప్రజలు, పరిశీలకులు భావించారు. ఈ పేరు, పర్యటనల విజయం ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఆందోళనకు గురిచేసింది.

## బాదుడే బాదుడు

జగన్ రెడ్డి పాలనలో అడ్డూ, అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు, పన్నులతో సగటు మనిషి జీవితం భారమైపోవటాన్ని చూసి కలత చెందిన చంద్రబాబు.. ఈ విషయంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఆయన 'బాదుడే బాదుడు' పేరుతో 2022లో 19 శాసనసభ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలతో మమేకమై వారితో గడిపారు.

## అడుగడుగునా అడ్డంకులు.. అధిగమించిన చంద్రబాబు

చంద్రబాబు పర్యటనలను అడ్డుకొని ఆయనను ప్రజల మధ్యకు పోకుండా చేయటానికి జగన్ రెడ్డి ప్రభుత్వం పలు విధాల ప్రయత్నించింది. పలుచోట్ల అనుమతుల నిరాకరణ, కుట్ర పూరిత నిబంధనల విధింపు, పోలీసుల సహాయ నిరాకరణ, ప్రజల బారీ స్పందన నేపథ్యంలో తగు భద్రతా ఏర్పాట్లు, నియంత్రణలో లోపం, సభలను విఫలం చేయడానికి ఆయా ప్రాంత తెదేపా నాయకుల ముందస్తు అరెస్టులు వంటి పలు కుట్రలను చంద్రబాబు అధిగమించి గత మూడేళ్లుగా ప్రజల మధ్యనే ఉన్నారు.

ఇంత సుదీర్ఘ కాలంపాటు వేలాది కిలో మీటర్లు పయనించి, వందలాది సభల్లో పాల్గొని నిత్యం ప్రజలతో మమేకమైన ముఖ్యమంత్రి మరొకరు లేరని రాజకీయ పరిశీలకులు, ప్రజల అభిప్రాయం.

10
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||
శనివారం 11, మే 2024

## నూతన పథకాలకు చిరునామా

# చంద్రబాబు

- **జగన్ రెడ్డి పేరుతో ఒక్కటి లేని దుస్థితి**
- **అన్న క్యాంటీన్లు, ఆదరణ, 50 ఏళ్లకే పెన్షన్లు పెట్టింది చంద్రబాబే**
- **డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టి ఉద్యమంగా తీర్చిదిద్దింది ఆయనే**
- **రాష్ట్ర నిధులతో మొదటిసారిగా రైతుల, డ్వాక్రా సంఘాల రుణ మాఫీ చేసింది చంద్రబాబే**
- **నైపుణ్యాభివృద్ధి, వీధి వీధిన సిమెంటు రోడ్లు, ఎల్ఈడీ బల్బులకు ఆద్యుడు ఆయనే**
- **పేదల కోసం పెళ్లి కానుకలు, పండుగ కానుకలను ఎవరు ప్రవేశపెట్టారు?**
- **ఇలాంటివి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒక్కటీ చెప్పుకోలేడు**
- **గత ఐదేళ్లలోనే కాదు.. మరో ఐదేళ్లు కూడా కొత్త పథకమేమీ పెట్టలేనన్న ముఖ్యమంత్రి**

(చైతన్య)

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవీకాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. సంక్షేమం, అభివృద్ధిలకు సంబంధించి ఐదేళ్లలో కనీసం ఒక్కటంటే ఒక్క కొత్త పథకాన్ని కూడా ప్రవేశ పెట్టకుండా నిష్క్రమిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడు.

నవరత్నాలన్నీ కాపీ, పేస్టులుగా చరిత్రలో నిలిచిపోతాయి .గత ఐదేళ్లుగా పేదల సంక్షేమమంటే కేవలం తాను ప్రవేశపెట్టిన నవరత్నాలే అన్నట్లుగా జగన్ రెడ్డి మాట్లాడారు.

నకిలీ రత్నాలుగా మారిన ఈ నవరత్నాల్లో ఒక్కటి కూడా కొత్తగా ఆలోచించి ప్రవేశపెట్టిన పథకంలేదు. ఇవన్నీ గతం నుంచి అమలౌతూ వస్తున్న సంక్షేమ పథకాలే. మరి.. వీటిపట్ల తనకే పేటెంట్ హక్కులు ఉన్నట్లు.. వాటిని తానే కనుగొని ప్రవేశపెట్టి అమలు చేసినట్లు జగన్ రెడ్డి చెప్పుకోవటం అతని మానసిక పరిస్థితికి అద్దం పడుతోంది.నవరత్నాల 9 పథకాల పేర్లు చెబితే ప్రజల మనసుల్లో స్ఫురించేది జగన్ రెడ్డి పేరు కాదు.. ప్రతి పథకం కింద లబ్దిదారులు మోసపోయిన తీరు గుర్తుకొస్తుంది.



### 1. సామాజిక పింఛన్లు

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావుగారితో ప్రారంభమై కొనసాగుతూ వస్తున్న పథకమిది. జగన్ రెడ్డి పేరు చెబితే ఈ పథకం ఎలా గుర్తుకొస్తుంది? ఆయన పేరు చెబితే గుర్తుకొచ్చేదల్లా.. పలు షరతులతో లబ్దిదారుల సంఖ్యలో భారీ కోతలు, అధికారంలోకి వచ్చాక అప్పటిదాక లభిస్తున్న రూ.2 వేల పింఛన్‌ను రూ.3 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి, అది నెరవేర్చటానికి ముఖ్యమంత్రి 5 సంవత్సరాల సుదీర్ఘ కాలం తీసుకున్నారు. దీంతోపాటు.. ఈ మూడు వేల కంటే ఎక్కువ ఇవ్వలేను, ఒకవేళ అధికారంలోకి వస్తే నామమాత్రంగా రూ. 250 పెంచుతాను.. అదికూడ నాలుగేళ్ల తరువాత 2028లో అని పేదల పట్ల తన మోసపు వైఖరిని తన మేనిఫెస్టోలో స్వయంగా వెల్లడించుకున్నారు.

### 2. అమ్మఒడి

గత ప్రభుత్వాలు 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఇచ్చిన స్కాలర్ షిప్(ఉపకార వేతనా)ల స్థానంలో పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి సంవత్సరానికి రూ. 15 వేలు ఇచ్చే పథకమిది. దీని అమలులో కూడా జగన్ రెడ్డి తరహా మోసమే. గత ఎన్నికల ప్రచారంలో సంఖ్యా పరిమితి లేకుండా చదువుకునే పిల్లలందరికి సాయం అందిస్తానన్న జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మాట మార్చి ఒకే విద్యార్థికి ఇచ్చారు. స్కూళ్లు, టాయిలెట్ల నిర్వహణ పేరుతో ప్రతి మహిళకు చెందాల్సిన లబ్ది నుండి రూ.2,000 కోత విధించారు. జగన్ రెడ్డి పేరు చెబితే గుర్తుకొచ్చేది అమ్మఒడిలో జరిగిన మోసమే కాని ఇది ఆయన పథకం అని మాత్రం కాదు.

### 3. చేయూత/ఆసరా

జగన్ రెడ్డి మోసపు పునాదుల మీద అమలులోకి వచ్చిన పథకం చేయూత. ఎన్నికల ప్రచారంలో 18 నుండి 59 సంవత్సరాల వయసున్న ప్రతి మహిళకు నెలవారి పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక యధారీతిన మడమ తిప్పేశారు. వాస్తవంగా.. ఇదికూడా పెన్షన్ పథకమే. అయితే తన నయవంచనను కప్పిపుచ్చుకోవటానికి పేరు మార్చి చేయూత అన్నారు.

నాలుగో విడత నిధులు విడుదల చేయకుండా మహిళలను జగన్ రెడ్డి తనదైన శైలిలో మరోసారి మోసగించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి మహిళకు ఈ ఐదేళ్లలో రూ.1,80,000 చెందవలసి ఉండగా.. ముఖ్యమంత్రి సంవత్సరానికి రూ. 18,750 చొప్పున మొత్తం నాలుగేళ్లల్లో రూ. 75 వేలు మాత్రమే ఇస్తానని చెప్పి ప్రతి మహిళను రూ.1,05,000 మేరకు మోసం చేశారు.

గత తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలను రద్దు చేసింది. ఆసరా పేరుతో జగన్ రెడ్డి దీన్ని కొనసాగించాడు. ఇందులో కొత్తేముంది? సున్నావడ్డీకే రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతానన్న ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోలేదు. పైగా రూ.5 లక్షల వరకు ఉన్న సున్నా వడ్డీ రుణ పరిమితిని రూ.3 లక్షలకు కుదించాడు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు చెబితే గుర్తుకొచ్చేది చేయూత/ఆసరాలో జరిగిన మోసమేకానీ ఈ పథకాలు కాదు అని స్పష్టమౌతోంది.

### 4. మద్యపాన నిషేదం


రాష్ట్రంలో మద్యపానాన్ని మొదటగా నిషేదించింది స్వర్గీయ ఎన్టీ రామారావు. ఇది ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆలోచించి ప్రవేశపెట్టిన కొత్త పథకం కాదు. పైగా ఇచ్చిన హామీకి భిన్నంగా తానే పెద్ద మద్యం వ్యాపారిగా మారి తన సొంత గణంతో భారీ ఎత్తున అక్రమ మద్యం విక్రయానికి తెరతీసి, క్యాష్ పేమెంట్ ల ద్వారా లక్ష కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారు ముఖ్యమంత్రి. ఈ పథకం కొత్తది కాదు.. దాని అమలు పట్ల ఎటువంటి చిత్తశుద్ది లేదు. అంతా మోసమే.

### 5. రైతు భరోసా

రైతన్నలకు సాయం అందించడం ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో ప్రారంభం కాలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ. 15,000 ఇచ్చింది. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.13,500 సాయం అందిస్తామని చెప్పిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వం వాటాగా కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ప్రతి రైతుకు ఇస్తున్న రూ. 6,000 సాయాన్ని తానిచ్చినట్లుగా చెప్పుకుంటూ, తానివ్వాల్సింది ఎగ్గొట్టి రైతులను మోసం చేసిన ఘనత జగన్ రెడ్డిదే. ఈ పథకమూ కొత్తదీ కాదు.. పైగా జగన్ మోసానికి ప్రతీకగా నిలిచింది.

### 6. విద్యాదీవెన

కాలేజీ విద్యార్థుల వార్షిక బోధనా రుసుమును రాష్ట్ర ప్రభుత్వం చెల్లించటం జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి చాలా సంవత్సరాలకు పూర్వమే ప్రారంభమైంది. ఆయన కనిపెట్టి ప్రవేశపెట్టిన కొత్త పథకమేమీ కాదు. గత తెదేపా ప్రభుత్వం మొత్తం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తే అది జగన్ హయాంలో పది లక్షలకు పడిపోయింది. సంవత్సరానికి రూ. 30 వేల నుండి రూ. 70 వేల వరకు ప్రతి విద్యార్థికి ఇవ్వాల్సి ఉండగా.. వాస్తవంలో విద్యార్థులకు అందింది సగటున రూ. 30 వేలే.



### 7. ఆరోగ్యశ్రీ

ఈ పథకం జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి గత ప్రభుత్వాలు అమలు చేసాయన్న విషయం ప్రజలందరికి తెలుసు. ఇందులో జగన్ రెడ్డి ఘనత ఏమిటి? ఆయన పేరు చెబితే గుర్తొచ్చేది అధ్వాన్నంగా మారిన ఆరోగ్యశ్రీ అమలు, నెట్ వర్క్ ఆసుపత్రులకు వందలాది కోట్ల రూపాయల బకాయిలు, జగన్ సర్కారు నిర్వాకంతో సరైన వైద్య సేవలు అందక కష్టాలు పడుతున్న సామాన్య ప్రజలు.

### 8. జలయజ్ఞం

ఇది కొత్త పథకమా? కాదని ఎవరిని అడిగినా చెబుతారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి ఒకటీ పూర్తి చేయలేదు. పాతస్కీము.. పాత మోసమేగా!

### 9. పేదలకు పక్కా ఇళ్లు

పక్కా ఇళ్ల నిర్మాణాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ లో అమలు చేసింది స్వర్గీయ ఎన్టీ రామారావు. ఆ తర్వాత ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేశారు. ఇప్పుడేమీ జగన్ రెడ్డి కొత్తగా కనిపెట్టలేదు .. చెప్పిన మేరకు ఇళ్లు కట్టలేదు. ఇళ్ల స్థలాల సేకరణలో వైసీపీ నేతల భారీ దోపిడికి పాల్పడ్డారు. ప్రభుత్వం నుండి అందిస్తామన్న సాయంపై జగన్ రెడ్డి మాట తప్పటంతో పేద లబ్దిదారులు అప్పులపాలయ్యారు. నవరత్నాల్లో ఒకటైన ఈ పథకం కొత్తదేమీ కాదు. మిగతా 8 పథకాల్లాగే ఇది కూడ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేతిలో మోసానికి గురైన పాత ముచ్చటే.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒక కొత్త సంక్షేమ పథకము ప్రవేశపెట్టకుండా గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రత్యేక ప్రయోజనాల కోసం గత తెదేపా ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేసి తాను ఏ మేరకు పేదల వ్యతిరేకో స్పష్టం చేసుకున్నారు.

## చంద్రబాబు ప్రవేశపెట్టి అమలు చేసిన పలు కొత్త పథకాలు

జగన్ రెడ్డి తీరుకు భిన్నంగా చంద్రబాబునాయుడు పేరు చెబితే గుర్తుకొచ్చే పథకాల సుదీర్ఘ జాబితా ఉంది. వీటిలో కొన్ని..

### 1. అన్న క్యాంటీన్లు

పగలంతా శ్రమ చేసుకొని జీవించే కార్మికుల ఆకలి బాధలు తీర్చటానికి కేవలం రూ. 5కే అన్నం పెట్టే 'అన్న క్యాంటిన్' లను చంద్రబాబు ప్రవేశపెట్టారు. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజామోదం పొందగా.. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దీన్ని రద్దు చేశారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పథకాన్ని తిరిగి ప్రవేశపెడతామని కూటమి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు.

### 2. పింఛన్ రాశి భారీగా పెంపు

2004-2014 మధ్య పదేళ్లపాటు నెలవారీ సామాజిక పింఛన్ నెలకు కేవలం రూ.200 మాత్రమే ఉండగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దాన్ని పది రెట్లు పెంచి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.2 వేలు చేశారు. ఈ రాశిని రూ. 3 వేలు చేయడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. తాను మరలా ముఖ్యమంత్రి అయితే నామమాత్రంగా నాలుగేళ్ల తరువాత 2028లో కేవలం రూ. 250 పెంచుతానని తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెలవారీ పింఛన్ ను మరో వెయ్యి రూపాయలు పెంచి రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు.

### 3. 50 ఏళ్ల వయసుకే పింఛన్లు

వృత్తి రీత్యా పలు సమస్యలతో తక్కువ సగటు ఆయు ప్రమాణం కలిగి ఉండే చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, డప్పు కళాకారులు, గిరిజనులకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 50 ఏళ్లకే పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు.

దీని కొనసాగింపుగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామని కూటమి మేనిఫెస్టోలో హామీ ఇస్తూ.. ప్రస్తుతం రూ. 3 వేలుగా ఉన్న పింఛన్ ను రూ. 4 వేలకు పెంచుతామని కూడా హామీ ఇచ్చారు. దివ్యాంగుల పింఛన్ ను రూ.3 వేల నుండి 6 వేలకు పెంచి, పూర్తిస్థాయి వైకల్యం ఉన్నవారికి నెలకు రూ. 10 వేలు ఇస్తామని కూడా హామీ ఇచ్చారు.

### 4. ఆదరణ పథకం

చేతి వృత్తులపై ఆధారపడి జీవించే పలు కులాలవారి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి వారికి అదనపు ఆదాయం వచ్చేలా చేయడానికి తగిన పరికరాలు అందించడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఆదరణ' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం విశేష ఆదరణ పొందింది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రద్దు చేసిన ఈ పథకాన్ని రూ. 5,000 కోట్ల కేటాయింపుతో పునరుద్ధరిస్తామని 2014 కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు.

### 5. బీసీలకు కూడా సబ్ ప్లాన్ ఏర్పాటు

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే అమలౌతున్న సబ్ ప్లాన్ ను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు కూడా మొదటిసారి వర్తింపజేశారు.

### 6. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచి 16,800 మంది బీసీ నాయకులకు రాజ్యాంగబద్ధమైన రాజకీయ ప్రాతినిధ్యాధికారాన్ని కల్పించారు.

### 7. రైతుల, డ్వాక్రా సంఘాల రుణ మాఫీ

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తొలిసారిగా రైతు రుణ మాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీని చేసింది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే.

### 8. డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య/ఎన్టీఆర్ విదేశీ విద్య



అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి నేటి పోటీ ప్రపంచంలో సముచిత ఉద్యోగాలు పొందే దిశగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రయోజనం కోసం డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టి అమలు చేశారు. దీనికి మంచి ఆదరణ లభించి ఆయా వర్గాలవారికి విశేష ప్రయోజనాన్ని కలగజేసింది.

డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య ప్రయోజనాలను బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు అందజేసేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

### 9. బెస్ట్ అవెలబుల్ స్కూళ్లు/స్టడీ సర్కిళ్లు

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువు ప్రమాణాలను పెంచటంతో పాటు నేటి పోటీ ప్రపంచంలో నిలబడి వారు తగు అవకాశాలు పొందేలా చేసేందుకు ఈ పథకాలను చంద్రబాబు ప్రవేశ పెట్టారు.

### 10. రాష్ట్రంలో మొదటిసారిగా నిరుద్యోగ భృతి

విద్యా వ్యాప్తికి అనుగుణంగా తగు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించటంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లభించే వరకు అండగా ఉండేందుకు గత చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతిని అమలు చేసింది.

### 11. పెళ్లి కానుకలు

పేద వర్గాలకు చెందినవారు కల్యాణ ఘడియలను సంబరంగా చేసుకునేందుకు వీలుగా చంద్రబాబు పెళ్లి కానుకల పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు.

### 12. పండుగ కానుకలు

పర్వదినాలను పేదలు సంతోష వాతావరణంలో గడిపేందుకు వీలుగా పండుగ కానుకలను కూడా ప్రవేశపెట్టారు.

### 13. షాదీఖానాల నిర్మాణం, ఖబరస్తాన్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందజేసే విధానాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారు.

### 14. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు అందించడం కూడా చంద్రబాబే ప్రవేశపెట్టారు.

### 15. చంద్రన్న బీమా

సహజ మరణాలు, ప్రమాదాల వలన ప్రధాన పోషకుణ్ణి కోల్పోయిన కుటుంబాలవారికి ఆర్థిక సాయం చేసేందుకు చంద్రబాబు ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఆప్తుల కుటుంబాలకు అండగా నిలిచారు.

### 16. డ్వాక్రాలతో మహిళా సాధికారత

రాష్ట్రంలో మొదటిసారిగా డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు కృషిచేసి, పలు సహాయక చర్యలతో డ్వాక్రా ఉద్యమ వ్యాప్తికి కారకులయ్యారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు.

### 17. సిమెంటు రోడ్లు, ఎల్ ఈడీ బల్బులు

రాష్ట్రంలో వీధి వీధిన 25 వేల కిలోమీటర్లకు పైగా సిమెంటు రోడ్ల నిర్మాణం చేయడంతోపాటు, ప్రతి వీధిన, ప్రతి ఇంట్లో ఎల్ఈడీ బల్బుల వెలుగులకు శ్రీకారం చుట్టారు చంద్రబాబు.

### 18. ఫైబర్ నెట్

కారు చౌకగా టెలివిజన్, టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలు ఇంటింటికి అందుబాటులోకి తెచ్చారు చంద్రబాబు.

### 19. నైపుణ్యాభివృద్ధి

నవసమాజ నిర్మాణానికి కీలకమైన యువశక్తి సామర్థ్యాన్ని పూర్తిగా అందిపుచ్చుకునేందుకు, వారికి తగు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారి నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేశారు.

### 20. డ్రిప్ ఇరిగేషన్

సాగునీటి కొరత నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా భారీ సబ్సిడీతో డ్రిప్/స్ప్రింక్లర్‌ల వాడకాన్ని విస్తృతం చేసిన ఘనత చంద్రబాబుది.

గత ఐదేళ్లుగా అంతకు ముందు అమలులో ఉన్న పథకాలనే పేర్లు మార్చి అమలు చేయటమేకాక, అధికారంలోకి వస్తే మరో ఐదేళ్లపాటు అవే కొనసాగుతాయని స్పష్టం చేసి, మారుతున్న పరిస్థితులు, ప్రజల అవసరాలకు తాను కొత్తగా ఆలోచించలేనని, కొత్త పథకాలేమీ తేలేనని చెప్పుకున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి..

చంద్రబాబు పేరు చెబితే ఏమి పథకాలు గుర్తుకొస్తాయోనని ప్రశ్నించి ప్రజల్లో నవ్వులపాలయ్యారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144